ముఖ్య ప్రకటన
మేము తయారుచేయు ఇనుప పెట్టెలు, సిమ్మీరియాలు, ఫర్నిచరు మొదలగునవి గుంటూరు పట్టణములో అమ్ముటకు
దుర్గా ఏజన్సీస్, స్టేషన్ రోడ్, గుంటూరు
వారి ఏజంట్లుగా నియమించినామని తెలుపుటకు సంతసించుచున్నాము.
ఆంధ్రా సేఫ్ కంపెనీ,(H.O.) విజయవాడ-1
బ్రాంచీలు: ఏలూరు రోడ్ – విజయవాడ–2.
బ్రాంచీలు: మెయిన్ బజార్ – చీరాల.

30 1 515
Regd No. M 1118

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 50 : సంచిక 120

కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ & కంపెనీ
సిద్ధమందిరిధ్యాన
అరిమలోగ అత్యుత్తమ మూలికలతో తయారు అయినవి
కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ & కంపెనీ
హైదరాబాదు అమ్మబడు
18/1-10 లాలాపేట్ బేగంపేట్ రోడ్
సికింద్రాబాద్ 1

బుధవారం 31-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలలో రాజీకి

లాల్ బహదూర్ కృషి

కొనసాగుతున్నదని జాదవ్ ప్రకటన

ఉభయవర్గాలసహకారానికివిజ్ఞప్తి: ఐకమత్యం

చెదరగొట్టడం తన ఉద్దేశంకాదని వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, జూలై 30 :

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ఉభయవర్గాలమధ్య రాజీ సాధనకు నాకు తెలిసినంతవరకు కేంద్రమంత్రి, కాంగ్రెస్ కార్యవంఘ ప్రతినిధి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభించిన యత్నాన్ని విరమించలేదు. వారు ఇంకా యత్నము చేస్తూనే వున్నారు. న్యాయమైన స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ లోని కాంగ్రెసు వాదులు ఇతోధికమైన సహకారము చేయవలెనని మరీమరీ విన్నవిస్తున్నాను." అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల ఉద్యోగి శ్రీ తులసీదాస్ జాధవ్ 15 రోజులపాటు ఢిల్లీలోవుండి ఇవాళ హైదరాబాద్‌కు రావడముతోనే "ఆంధ్రపత్రిక" ప్రతినిధి అడుగగా చెప్పారు.

శ్రీ జాధవ్ ఇంకా ఇలా అన్నారు : "రాష్ట్రములో గాని, జిల్లాలో గాని ఉన్న ఐకమత్యాన్ని చెదగొట్టడానికి నేను రాలేదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వాదులు దేశానికి ఏర్పడిన విపత్తులో ఏకత్రాటిపై నడుస్తామంటే వాళ్ళన్నా సంతోషించేవారు మరొకరుండరు. వాస్తవానికి [illegible] లోని ఉభయవర్గాలమధ్య ఐకమత్యాన్ని, రాజీని సాధించడానికి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి చేస్తున్న యత్నానికి నేను కూడా దోహదము చేస్తూనే ఉన్నాను. కాంగ్రెసు వాదులు తగు సహకారము ఇవ్వగలరని విశ్వాసము నాకు ఉన్నది.

నేను తొలుత ప్రకటించిన పేర్లలో కొన్ని యిబ్బందులవల్ల రాష్ట్రాలను వదలిపెట్టి రాజాలమని వ్రాసినవారి స్థానే ఈ క్రింది జిల్లాల్లో క్రొత్త ఎన్నికోద్యోగులను నియమించాను. అదిలో గాని ఇప్పుడు గాని ఆయా రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను సంప్రతించే నేను ఎన్నికోద్యోగులను నియమించాను గాని నా ఇచ్ఛ వచ్చినట్లు ఎవరినో వేయలేదు. కొన్ని అనివార్య కారణాల వల్ల నేను అదిలో నియమించినవారు రానందున ఈ క్రిందివారిని నియమిస్తున్నాను.

అనంతపురంజిల్లా—శ్రీ కామ్రేడ్ రామకిషన్, మాజీ మంత్రి, శాసనసభ్యుడు, పంజాబు, ఆదిలాబాద్ జిల్లా—శ్రీ ఆర్. పి. గార్గా, శాసన సభ్యుడు, పంజాబ్, చిత్తూరు జిల్లా—శ్రీ ఆర్. కె. ప్రసాద్ కోలారుబిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు), మెస్సూరు, గుంటూరుజిల్లా—శ్రీ హెచ్. ఎస్. హనుమంతయ్య (ఢిల్లీ), వరంగల్ జిల్లా—శ్రీ టి. ఎస్. వెంకటరమణయ్య, (కోలారు), కర్నూలు జిల్లా—శ్రీ బాలకృష్ణవాస్నిక్ (పార్లమెంట సభ్యుడు),నాగపూర్ హైదరాబాద్‌సికింద్రాబాద్ జంట నగరాలు—శ్రీ హెచ్. ఎల్. మసూర్ కర్, మధ్యప్రదేశ్, విశాఖపట్నంజిల్లా—శ్రీ సూర్యనారాయణజోషి (కోలారుజిల్లా), ఖమ్మంజిల్లా—శ్రీ దేసిరాజ్ (శాసనమండలి సభ్యుడు), పంజాబ్.

ముఖ్యమంత్రికి సంబంధించిన అనంతపురం జిల్లాకు వేసే ఎన్నికోద్యోగి నియామక సందర్భంలో ముఖ్యమంత్రిని సంప్రతిస్తానని చెప్పి, సంప్రతించకుండానే నియామకము చేశారని వచ్చిన ఆరోపణ గూర్చి అడుగగా శ్రీ జాదవ్ ఇలా అన్నారు : "ఎవరు ఏ జిల్లాకు సంబంధించినవారో నాకు తెలియదు. జిల్లా కాంగ్రెసు కార్యవర్గాలు, రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గాన్ని నేను సంప్రతించాను. వారు కొన్ని పేర్లు ఇచ్చారు. ఎన్నికోద్యోగులను నియమించే అధికారము, సర్వాత్మనా నాది. నన్ను ఫలానా విధముగా చెయ్యమని ఎవ్వరూ నిర్బంధించలేరు. కేంద్ర మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని గూడా నేను సంప్రతించాను. నేను ఆంధ్రప్రదేశ్ అంతటా పర్యటించి కాంగ్రెసువాదుల మనోభావాన్ని గమనించాను. నేను ఫలానా వారిని సంప్రతిస్తానని అనలేదు. ఎవరు ఏ కులమువారని కూడా నేను తర్కించలేదు. నా అంతరాత్మకు న్యాయమని తోచిన విధముగా నేను వ్యవహరించాను.

ప్రదేశ్ కాంగ్రెసు సరిగా సహకారము చెయ్యడము లేదని తాము అధిష్ఠాన వర్గానికి ఫిర్యాదు చేశారా ? అని అడుగగా శ్రీ జాదవ్ "అది బహిరంగ రహస్యము. గత జల సేతు బంధనముతో నిమిత్తము లేదు. ఇదివరకు కన్నా ఇతోధికమైన సహకారాన్ని కాంగ్రెసు వాదు లందరి నుంచి అర్థిస్తున్నాను" అని అన్నారు.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ సభ్యుడు, కార్యదర్శి శ్రీ రఘునాథసింగ్ జులై 27 న జెరూసలెంలో ఇజ్రేల్ మాజీ-ప్రధాని శ్రీ డేవిడ్ బెన్‌గురియన్‌ను కలుసుకున్నారు. నౌకావాణిజ్యం, రేవుల అభివృద్ధి నిపుణుడు శ్రీ సింగ్ ఇజ్రేల్ ప్రభుత్వ ఆహ్వానంమీద పర్యటనకు వెళ్లారు. —యు. పి. ఐ.]

చౌకధర ఇళ్లు

హైదరాబాద్, జూలై 30 : మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ అల్లాటి వెంకట్రామయ్య విన్నమల్లేపల్లి కాలనీలో 'సాయిల్ సబ్‌స్టిట్యూట్'లో నిర్మించిన నమూనా ఇళ్లను పరిశీలించారు.

పరిశీలన నమూనా కుదిరేవరకు పనమూనా ఇళ్ల నిర్మాణమును కొనసాగించ వలసిందిగా అధికారులకు పురమాయించినట్లు మంత్రి తెలియజేశారు. స్థలము బాగావుంటే ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన అన్నారు. ఇట్టి మోడలుకు బాగానే వున్నాయనీ, ఇలాంటివి ఇంకా నిర్మించవచ్చని చెప్పారు.

మంత్రి మల్లేపల్లిలో నిర్మిస్తున్న ఇళ్ల ఖర్చు నిర్మాణము మరినికూడా తగ్గవచ్చు.

ఆచార్య కంకాళం

[illegible], జులై 29 : వాగ్దేవి [illegible] కాలంలో వెలువడిన చిమ్మచీకటి ఆచార్య ఆనవాళ్లు పుష్పగిరి పీఠానికి [illegible] ఆచార్యులు వుండవచ్చని ప్రస్తుతము జాతర్యామ దీక్షలోవున్న [illegible] పుష్పగిరి శంకరాచార్య ఒక [illegible] ప్రకటన చేస్తున్నారు.

వాగ్దేవి ఫణిగార్ (త్రవ్వకాలలో చిన్నచిదలే వున్న ఆచార్య ఆనవాళ్లు కనబడిన వార్త [illegible] కి తెచ్చినప్పుడు శ్రీ శంకరాచార్య ఇలా అన్నారు : "అనేక శతాబ్దాలుగా పుష్పగిరి మఠానికి చెందిన ఈ నాంగ్రోత్రియం గ్రామాలు వాగ్దేవి ఫణిగార్ డము ప్రాంతములో వుండేవి. పుష్పగిరి సంస్థానం కూర్చబడ్డ అధికారులు సహజంగా అక్కడ కొంతకాలం గడిపివుంటారు.

డాము ప్రాంతంలో ఇటీవల త్రవ్వకాలలో చిమ్మచీకటిలో వున్న కంకాళము దొరికింది. ఇది నిస్సందేహంగా అద్వైత ఆచార్య విద్యార్థి. పొడ్డునిది కాజాలదు. ఆ ప్రాంతము పుష్పగిరివారిదై నందునను, పుష్పగిరి పీఠాధిపతులు తరచు నందర్శించే దైవం దునను [illegible] పుష్పగిరి పీఠాధిపతులే పుష్పగిరి ఆచార్యులే వుండవచ్చును. అందువలన ఆ సమాధి పునర్నిర్మించి అభివృద్ధి చేసే అవకాశం వున్నచవలసిందిగా అందుకు అధికారులు అందరూ కోరుతున్నాము."

పోర్చుగల్ పై ఆంక్షలు: రష్యా ప్రతినిధి విజ్ఞప్తి

[illegible] సమితి కార్యాలయం, న్యూయార్క్, జులై 29 : పోర్చుగల్ పై రాజకీయ, ఆర్థిక ఆంక్షలతో పాటు తదితర ఆంక్షలను సైతం విధించడానికి చర్యలు తీసుకోవాలని నేడు భద్రతామండలి సమావేశంలో రష్యా ప్రతినిధి, డా. నికోలాయ్ జెరింకో విజ్ఞప్తి చేశారు.

[illegible]ము వసతులను గురించి భద్రతా మండలి ఒక వారం నుంచి చర్చ జరుపు[illegible]

[illegible]వసతులకు స్వయం నిర్ణయాధికారాన్ని తెచ్చిపెట్టే చర్యలను [illegible] అమలు చేయాలని, మొరాక్కో, ఫిలిప్పీన్స్ [illegible] సమర్థించటానికి రష్యన్ [illegible]

[illegible] ఆయుధ సహాయం చేయడం తీర్మానం కోరుతున్నది. [illegible]30న రేపటినాటికి ఈ చర్చ [illegible] చూడాలని సమితి [illegible]

[illegible] ఆఫ్రికా ప్రజలు తమ[illegible]

చైనాకు అణ్వస్త్రపాటవం లభించడానికి ఏండ్లూ పూండ్లూ గూడా పట్టవచ్చు

కృశ్చేవ్ అభిప్రాయం: హారిమన్ వివరణ: వచ్చే 12 నెలల్లో పరీక్ష జరగవచ్చునిరన్క్

వాషింగ్టన్, జులై 30.

సమర్థమైన అణ్వస్త్రశక్తిని, పాటవాన్ని సమకూర్చుకునేందుకు చైనాకు చాలాకాలం పడుతుందని, అసలు అణ్వస్త్రశక్తిని సంపాదించుకోగల పారిశ్రామిక ప్రాతిపదికగాని, వాటిని విస్తృతంగా నిర్మించగల శక్తిగాని, నిర్మిస్తే ఉపయోగించగల పాటవంగాని ఇంకా చైనాకులేదని రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ తనతో అన్నట్లు మాస్కో మంతనాలలో అమెరికా ప్రతినిధిగా పాల్గొన్న శ్రీ హారిమన్ నిన్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

నిన్నటిరోజున శ్రీ హారిమన్, శ్రీ రస్క్‌లు అమెరికా కాంగ్రెస్ తాలూకు మూడు ప్రధానమైన సంఘాల సభ్యులకు రష్యాతో వాసుకున్న సంధిని గూర్చి వివరించి చెప్పారు. అంతే ఈ చర్చలనుండి బయటికి వచ్చిన అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ రస్క్ మాత్రం "వచ్చే 12 నెలల్లోను చైనా అణ్వస్త్ర పరీక్షము జరిపితే, అందులో ఆశ్చర్య పడదగింది ఏమీలేదు" అన్నారు.

కాని శ్రీ కృశ్చేవ్ మాస్కో మంతనాల సందర్భంలో శ్రీ హారిమన్‌కు తెలియజేసిన దాన్ని బట్టి అయితే, ఇప్పుడప్పుడే చైనాకు ఈ అణ్వస్త్ర వ్యవహారంలో చెప్పుకోదగిన శక్తి ఏర్పడదు. అందుకు చాలా, చాలా సంవత్సరాలు పట్టవచ్చని శ్రీ కృశ్చేవ్, శ్రీ హారిమన్‌కు తెలియజేశారు.

శ్రీ కృశ్చేవ్ తనకు మాస్కో మంతనాల సందర్భంలో తెలియజేసిన అంశాలను శ్రీ హారిమన్ ఈ విధంగా వివరించారు : "చైనా అణ్వస్త్ర శక్తిని గూర్చి నేను శ్రీ కృశ్చేవ్‌తో చర్చించాను. ఆయన చైనాకు ఆశక్తి ఇప్పుడప్పుడే ఏర్పడదన్నారు. అంతే గాక 1960 నుంచి చైనాకు పారిశ్రామికంగా తాము ఎటువంటి సహాయము చేయడంలేదని గూడా ఆయన తెలియజేశారు. ప్రస్తుతమణ్వస్త్ర రాజ్యంగా రష్యాప్రధాని గుర్తిస్తున్నారు. అయితే ప్రస్తుగూడా మాస్కో ఒప్పందంలో చేరగలదనే ఆయన ఆశిస్తున్నారు.

పోతే మాస్కోలో కుదుర్చుకున్న అణ్వస్త్ర పరీక్షా పరిమిత నిషేధపు సంధికి అమెరికా సెనెట్ ఆమోదించగల లక్షణాలు ద్యోతకం అవుతున్నాయి. శ్రీ రస్క్, శ్రీ హారిమన్‌ల వివరణ అనంతరం సెనెట్ విదేశాంగ వ్యవహారాల శాఖ అధ్యక్షుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఒప్పందాన్ని తాము సమర్థిస్తామని తెలియజేశారు. అమెరికా కాంగ్రెస్ తాలూకు అణుశక్తి సంఘం అధ్యక్షుడు సెనెటర్ జాన్ పాస్టర్ గూడా ఇట్లాగే అన్నారు.

కొంతమంది సెనెటర్లు తమకు ఏవో అనుమానాలు ఉన్నాయని, అందువల్ల ఈ ఒప్పందాన్ని ఆమోదించటంపట్ల బాగా ఆలోచించుకో వలసి ఉన్నదని అన్నారు.

యు. పి. మంత్రివర్గంలో "కొత్త పితూరీ"

న్యూఢిల్లీ, జులై 30 : కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు రాజీనామా పత్రం పంపినందుకు సంజాయిషీని కోరుతూ యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా శ్రీ చరణ్ సింగ్‌కు పంపిన లేఖ వారికి ఉద్వాసన చెప్పటానికి పంపిన నోటీసని ఇచటి కాంగ్రెసు అధిష్ఠాన వర్గాలవారు భావిస్తున్నారు. యు. పి. కాంగ్రెసు కల్లోలం విషయంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అత్యంత ప్రయాసతో రూపొందించిన సామరస్య సూత్రం పునాదులనే ఇది కదలించివేస్తున్నదని కూడా వారు భావిస్తున్నారు.

శ్రీ గుప్తా ప్రత్యర్థివర్గంవారు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డుకు సమష్టిగా రాజీనామా లేఖ పంపటంకూడా ఈ సూత్రానికి వ్యతిరేకమైనదనేనని వారు అంటున్నారు. శ్రీ శాస్త్రి సూత్రం ప్రకారం శ్రీ అలుగురాయ్‌శాస్త్రి రాజీనామా యివ్వాలి, మిగతా ప్రత్యర్థి నాయకులు పదవులు కొనసాగించాలి. కాని శ్రీ అలుగురాయ్ శాస్త్రితోపాటు మిగతా ఎనమండుగురు ప్రత్యర్థి వర్గంవారు రాజీనామా లేఖలు పంపారు. కాని వీరందరివద్ద నుండి సంజాయిషీని కోరకుండా ఒక్క చరణ్ సింగ్ వద్దనుండి మాత్రమే కోరటం అఖిల భారత కాంగ్రెసువర్గాలకు ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది శ్రీ గుప్తా అందరినీ ఒకేసారి వెళ్లగొట్టకుండా ఒక్కొక్కరుగా మంత్రి మండలిలోని తమ ప్రధాన ప్రత్యర్థులందరినీ సాగనంపాలని పథకం వేసినట్లు భావిస్తున్నారు.

రాష్ట్ర వ్యవహారాలలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు ఎటువంటి ప్రమేయం ఉండరాదనే శ్రీ గుప్తా ధోరణి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి ఆందోళన కల్గిస్తున్నది. కాని రాష్ట్ర [illegible] సమావేశంలో మరింత భీకరస్వరూపాన్ని దాల్చింది.

శ్రీ చరణ్ సింగ్‌కు పంపిన లేఖ వివరాలను శ్రీ గుప్తా వెల్లడి చేయలేదు. కాని వారు తమ లేఖలో మంత్రుల సమిష్టి బాధ్యతను గూర్చి చర్చించినట్లు, గుప్తా నన్నిహితవర్గాలవారు తెల్పారు.

పత్రికా ప్రతినిధులు లేఖ విషయాలను గురించి శ్రీ చరణ్ సింగ్‌ను ప్రశ్నించగా అది రహస్యమైనదని అందువల్ల అందులోని విషయాలను వెల్లడి చేయలేనని తెల్పారు.

భారత్‌కు సహాయంపై బాన్-వాషింగ్టన్‌ల పేచీ

ఋణం పరతులు తేలిక చేయవలసిందిగా జర్మనీకి అమెరికా సలహా

వ్యవహారం ఇంకా నిర్ణయం కానందున ఋణదాతల బృందం సమావేశం వాయిదా

వాషింగ్టన్, జులై 30 : భారత తృతీయ ప్రణాళికకు సహాయం చేయడానికి ఇక్కడ సమావేశం అవుతున్న ఋణదాతల బృందం సమావేశం తిరిగి వాయిదా పడింది. ఇప్పుడు ఇక ఈ బృందం సమావేశం వచ్చే వారం లో జరగవచ్చునను కుంటున్నారు. భారత్ కు సహాయం ఎట్లా చేస్తే బాగుంటుంది అనే విషయంలో అమెరికా పశ్చిమ జర్మనీల మధ్య ఏర్పడ్డ అభిప్రాయ భేదం ఇంకా తొలగని కారణంచేత ఇది ఇట్లా వాయిదా పడినట్లు తెలుస్తున్నది.

క్రిందటిసారి ఈ బృందం ప్రతినిధులు భారత తృతీయ ప్రణాళికకు 9150 లక్షల డాలర్లు సహాయంగా ఇవ్వడానికి సంసిద్ధులయినారు. అయితే ఈ సహాయాన్ని గూర్చి వాగ్దానం మాత్రం అప్పుడు జరుగలేదు. భారతదేశం తనకు అంతకన్నా ఎక్కువ సహాయం కావాలని కోరింది. ఆ తర్వాత పశ్చిమ జర్మనీ, అమెరికా ఇంకా కొంత అధిక సహాయం అవసరమని తేల్చుకొని, ఏ పద్ధతుల్లో ఆ సహాయాన్ని ఇవ్వడమో మంతనాలు ప్రారంభం చేశాయి. ఇందు నిమిత్తం జులై 18, 19 తేదీలలోనే ఈ బృందం తాలూకు ప్రతినిధులు వాషింగ్టన్‌లో సమావేశమై ఆలోచనలు జరిపారు. ఈ చర్చలలో పశ్చిమ జర్మనీ తనవంతు సహాయాన్ని అధికం చేయడానికైతే అంగీకరించింది గానీ, అమెరికాను గూడా తాను ఇచ్చే సహాయాన్ని అధికం బృందంలో తక్కిన రాజ్యాలు, ప్రపంచ బ్యాంకు, ఇంకా ఇతర సంస్థలు ఇస్తున్న సహాయంతో బరాబరిగా ఉండేట్లు చూడవలసిందిగా కోరింది.

అయితే అమెరికా ఇక్కడ పశ్చిమ జర్మనీని ఒక విషయం కోరింది. భారత్ కు ఇస్తున్న అప్పులమీద వడ్డీని తగ్గించవలసిందని, అంతేగాక చెల్లు కాలాన్ని గూడా పొడిగించవలసిందని సూచించింది.

అమెరికా ఏ ప్రకారం సహాయాన్ని సమకూర్చున్నదో ఆప్రకారం పశ్చిమ జర్మనీ కూడా సమకూర్చాలని కోరింది.

ఈ విషయంపై అమెరికా, పశ్చిమ జర్మనీల చర్చకు వీలుగా ఈ బృందం క్రిందటి సమావేశం వాయిదా పడింది. అది ఈ వారంలో జరుగవలసి ఉన్నా, ఈ రాజ్యాలు ఇంకా ఒక నిర్ణయానికి రాని కారణంచేత తిరిగి వాయిదా పడింది. ఈ మంతనాలు ఇంకా సాగుతున్నాయి. పశ్చిమ జర్మనీ ప్రభుత్వం వైఖరి ఏమో ఈ వారములో తెలుస్తుంది.

తాను చెప్పిన మాటను పశ్చిమ జర్మనీ విన్నా, వినకపోయినా, భారత్‌కు ఇస్తున్న సహాయం తాలూకు షరతులను ఇప్పటికన్నా అధ్యాస్తం అయ్యేట్లు చేయవద్దని అమెరికా కోరుతోంది.

బాన్ నిర్ణయం కోసం ఇప్పుడు జరగవలసిన ఈ సమావేశం వచ్చే వారానికి వాయిదా వేయబడింది.

స్వాతంత్ర్య పరిరక్షణకు సర్వసంపదలనూ సమీకరించండి

ధూమపాన అవాంతరం.
లోకమంతా యాష్-ట్రేయేనా!
మీ చుట్టు ప్రక్కలగల ఏ వస్తువుల మీదనైనా సిగరెట్ బూడిదను దులపరాని మీ మర్యాదైన అలవాట్లు ప్రశంసనీయం. ఆష్-ట్రే మీకు కనిపించక పోతే, దానిని అడుగుట చాలా మంచిది. కాలుచుండే పీకలను అగ్గిపెట్టెలోగాని మరెక్కడైనాగాని వేసి నొక్కుట, మాయుట, ప్రమాదకరం.
ధూమపానమునకు, బహుకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
Panama 20 CIGARETTES
[illegible]LISTS PV[illegible] Street, Mad[illegible]
ప్రత్యేక సంధి[illegible]
[illegible]కా కంపెనీ

పిజెంట్లు కావలెను

మంచికమీషనుపై కాలెండర్లను అమ్మి పొందులకు అనుభవమున్నవారు పిజెంట్లు మాత్రమే కావలెను. షరతులకు వ్రాయండి
EMPIRE CALENDAR MFG. CO.
Post Box 6734, Calcutta-7.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200బూ॥, 50వ.పై. 1బూ॥కు 2 బూ॥ వొప్పున ప్రతిరోజా, రెండు యేండ్లలో తిరిగి చెల్లించు నట్లగ తప్పక పొందండి. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

క్రీడారంగం

వెస్టిండీస్ జట్టుకు 2-1 ఆధిక్యత

ఇంగ్లండ్‌పై ఘనవిజయం: గిబ్స్ బౌలింగ్ నైపుణ్యం

లీడ్స్, జులై 29: ఫ్రాంక్ వర్రెల్, నేడు తన 50 వ టెస్టు మ్యాచిలో ఆడుతూ, వెస్టిండీస్‌కు, ఇంగ్లండుపై 221 పరుగుల ఘనవిజయాన్ని సాధించిపెట్టారు. పరిస్థితులు అనువుగా ఉన్నప్పుడు వెస్టిండియన్లు మేటి జట్టు అనేది దీనినిబట్టి స్పష్టమైంది.

వాలుగు వికెట్లకు 113 పరుగులనద్ద ఇంగ్లండ్ యీ ఉదయం, తన రెండవ ఇన్నింగ్సును ప్రారంభించి వస్తటిమంచి, వారి పరిస్థితి నిరాశజనకంగానే ఉండువచ్చింది. ఈ మ్యాచి గెలవటానికి వారి కప్పటికింకా 339 పరుగులు కావలసియుంది. ఈ స్థితిలో వారు 231 కే అలవుకై రోజన్నరపైగా మిగిలి వుగా వెస్టిండీస్‌కు విజయాన్ని అప్పగించారు.

తుది స్కోరులు:

వెస్టిండీస్	397,229.
ఇంగ్లండ్	174,231.

వెస్టిండీస్ యీ సాధ్యవకెన్నుమ గెల్చుకోవటంతో యీ వరుసలో వారికి 3-1 అధికత్వత చేకూరింది. ఒక టెస్టు 'డ్రా' అయి ఉంది. రబ్బర్‌ను పదుకోవాలంటే ఇంగ్లండ్ యిప్పుడు పైనెలలో ఓవల్‌వద్ద జరుగనున్న ఆఖరుమ్యాచిని గెల్చుకోవాలి.

లీడ్స్‌లోనిన్న వర్షలోపముఖ ప్రతిభాశాలియయిన సోబర్స్ మ్యాచిగా చరిత్రలో నిలిచిపోయింది. వేలకు దెబ్బతగలటంవల్ల యీ ఆటరుంచవరకు ఆడుమాసంగాఉన్న సోబర్స్ అద్భుతంగా ఆడి 102, 52 పరుగులు సాధించారు. తరువాత ఇంగ్లండ్ రెండవ ఇన్నింగ్స్ వాలుగు వికెట్లలోను మూడింటిని కైవసం చేసుకున్నారు.

బ్రియాన్‌క్లోజ్, జి.ఎస్. పార్క్స్‌లు ఇంగ్లండ్‌కు యీ ఉదయం చెరి 50 పరుగులు కూర్చారు. అయితే వెస్టిండీస్‌కు కావలసినంత వ్యవధి కావలసినన్ని పరుగులు చేతులో ఉన్నందువల్ల నిరాధంగాను తేలాకపోయింది.

స్కోరు: వెస్టిండీస్-మొదటి ఇన్నింగ్స్: 397. (ఆర్. కన్‌హై 92, జి. సోబర్స్ 102, జె. సోలమన్ 62, డి. ముర్రే 34, ట్రూమన్ 117 కు నాలుగు, లాక్ 54 కు మూడు.)

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్: 174. (కె. యస్. బారింగ్టన్ 25, యస్. జె. టిట్మస్ 33! జి. ఏ. ఆర్. లాక్ 53, గ్రిఫిత్ 36 కు ఆరు, గిబ్స్ 50 కి మూడు.)

వెస్టిండీస్ రెండవ ఇన్నింగ్స్: 229. (ఆర్. కన్‌హై 44, బి. బుచర్ 78, జి. సోబర్స్ 52, టిట్మస్ 44 కు నాలుగు, షెట్టిన్ 63 కు మూడు.)

ఇంగ్లండ్-రెండవ ఇన్నింగ్స్ యం. జె. స్టీవార్ట్, జె. బి. బోల్ట్ 43, ఇ. ఆర్. డెక్స్‌టర్ 10 కె యస్.వారింగ్టన్ 32, డి. బి. క్లోజ్ 56, పి. షార్ప్ 13 జె. యం. పార్క్స్ 57, యస్. జె. టిట్మస్ 5 యస్. యస్. ట్రూమన్ 5, జి. ఏ. ఆర్. లాక్ 1, జి. షాకిల్టన్ (నాటవుట్) 1 ఎక్స్‌ట్రాలు 8, మొత్తం 231.

వికెట్లు నష్టమైనదరులు 1-10; 2-23; 3-82; 4-95; 5-130; 6-199; 7-221; 8-224; 9-225,

వెస్టిండీస్ బౌలింగ్: సోబర్స్ 32-5-5-90-3; గ్రిఫిత్స్ 18-5-45-3; బోల్ 5-1-12-0; గిబ్స్ 37.4-12-76-4.

ప్రధాని శ్రీ నెహ్రూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, గవర్నరు శ్రీ నగేశ్ ప్రభృతులతో కలిసి గార్లేయపురం వచ్చినప్పుడు స్థానిక ప్రముఖులు స్వాగత మిచ్చారు.

ఆకాశవాణి

[తిరుగులో వార్తలు: ఉ॥ 6; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 11.]

గురువారం, ఆగస్టు 1

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి రిలే) 6-55 మార్కెట్ సమాచారం 7-15 పద్య, తాళం 7-20 హిందూస్థాని సంగీతం శేషభక్తి పాటలు 8-15 విజయవాడ ఎలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-10 పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 విహారిక: వాద్యనిధి 1-40 హిం. వా. 2-00 బిలాలి 2-10 ఉ. వా. 2-20 బి ఎలె 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 చదువరుల్ ఉర్దూ కార్యక్రమం 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 బి ఎలె 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్‌నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 విరామ సంగీతం 8-45 తుమారీ కీ పురానీ బందిషేం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిల భారత కార్యక్రమము 10-00 తిరుచ్చినుండి రిలే 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)
(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ ఎలె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ ఎలె 9-00 ప్రసారసమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ ఎలె 12-10 నిలయ విద్యాలయం 12-30 ఎ ఎలె 1-00 షేక్ హాస్సేన్: క్లారినెట్ 1-30 ఎ ఎలె 2-0 వాతావరణ సూచన, షేక్ హాస్సేన్: క్లారినెట్ 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు.)

సా॥ 6-00 ఎ ఎలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 తిలక్ గీతా సందేశము, ప్రసంగం 7-45 ఎ ఎలె 9-15 భారత దేశం చైనాభూతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ ఎలె 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: 6-55 మార్కెట్ ముఖ్యాంశాలు 7-15 నేటి విశేషం 7-20 దేశభక్తి గేయాలు 7-30 గాత్రసంగీతం 8-15 దేశభక్తి గేయాలు 8-30 ఎం. డి. ఖాసిం సాహెబ్ క్లారినెట్ 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగీతం 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 భారత దేశం చైనాభూతం 12-20 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 గాత్రసంగీతం 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 (వనరంగం (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 రాగం తానం పల్లవి (మద్రాసునుండి రిలే) 8-30 రేడియో వార్తావాహిని (ఢిల్లీనుండి రిలే) 8-40 ఫిల్మ్ సంగీతం 8-55 నేటి [illegible] 9-15 [illegible] 9-30 [illegible] కార్యక్రమం 10-00 [illegible] 10-30 [illegible] సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సుప్రభాతం 6-50 తుది ప్రార్థనలు 7-00 [illegible] 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త. వా. 7-30 [illegible] 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 త వా. 2-10 ఉన్నత పాఠశాలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 కె. పుల్లయ్య: వాద్య స్వరం 6-05 ప్రాంతీయ [illegible] 6-15 శ్రోతల కరిష్మాలు 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-00 శ్రోతలవిశ్వాసం 7-15 త. వా. 7-30 వాయిలిన్ సోలో 7-40 పాటలు [illegible] 7-50 [illegible] 8-15 గీతమంజరి 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 వాద్యసంగీతం 8-45 విద్యుద్దీపము 9-00 నాగర్‌కోయిల్ టి.కిలి, టి. సరోజ 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం (తిరుచ్చినుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)
(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ ఎలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ ఎలె 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ ఎలె 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ ఎలె 2-40 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ ఎలె 6-20 వాతావరణ సూచన, వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 ఆర్. వెంకటరామన్: వయోలిన్ 7-00 తెలుగులో వార్తలు 7-15 వేణువు క్లారినెట్ 7-30 వాగన్ కోయిల్ టి కిలి, టి. సరోజ 7-45 రాగం, తానం, పల్లవి: పి. ఎస్. జయరామన్ 8-30 శ్రోతలుకోరినపాటలు 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశము చైనాభూతము 9-30 అఖిలభారత రూపక కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 10-00 సంగీతామృతం 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

వర్గ ప్రకటనలు

కావలెను

నెలకు 125బూ॥ నుండి 220బూ॥ జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, టైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, ఆఫీస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC S.S.L.C; H.S.C; and Matric Pass or fail (boys & girls) తీర్చిన పొందులకు కావలెను. 50 N.P., M.O. పంపిన ప్రాస్పెక్టస్ పంపబడును. Principal,
B.T. & T.T. College,
6/17 Line, Brodipet, Guntur-2.

అమ్మకము

సుమారు 700 టన్నుల తుక్కు యినుము యీ క్రింద వివరించిన లాట్లలో లభించును: తుక్కు ఇనుము; స్టైపులు, స్టైపు ఫిట్టింగులు తుక్కు; ఫేబ్రికేటెడ్ మిషనరీ తుక్కు, అంగీలు మరియు జాయింట్ల తుక్కు. కొనదలచినవారు యీ క్రింది అడ్రసువారితో సంప్రదింప గోరడమైనది. ది ఆంధ్రా మగర్స్ లిమిటెడ్, వెంకటరాయపురం, పోస్టు బాక్స్ నెం. 2, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా (ఏ. పి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రాజెక్టుల డిపార్టుమెంటు
శ్రీశైలం ప్రాజెక్టు
టెండరు నోటీసు నెం. 4/63-64 కు
సవరణ నోటీసు

జూలై 22, 24 తేదీలలో ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన పై ప్రకటనలో "Please see separate sheet" నకు బదులు యీ క్రింది వివరములు గమనింపగోరడమైనది. మిగత వివరములన్నియు పై ప్రకటనలో పలెనే యిట్టి మార్పులు లేక వుండగలవు.

I. (ఎ) బ్యాంకు నెం. 14 లో టాంకు పునాది (తవ్వకం.

(బి) డిటో నెం. 15

(సి) డిటో నెం. 16

పని పూర్తి చేయవలసిన కాలం: 1 సం॥ము

కంట్రాక్టు ఫారము: ఎల్.ఎస్. (L.S)

ధరావతు సొమ్ము డిపాజిట్టు: రు. 7,500

టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 51.

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రాజెక్టుల డిపార్టుమెంటు
శ్రీశైలం ప్రాజెక్టు
టెండరు నోటీసు నెం. 5/63-64 కు
సవరణ నోటీసు

జూలై 22, 24 తేదీలలో ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన పై ప్రకటనలో "Please see separate sheet" నకు బదులు యీ క్రింది వివరములు గమనింపగోరడమైనది. మిగత వివరములన్నియు పై ప్రకటనలో పలెనే యిట్టి మార్పులు లేక వుండగలవు.

I (ఎ) శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో సెంట్రల్ ఆఫీసు బిల్డింగు నిర్మాణము.

(బి) శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో పైస్కూలు బిల్డింగు నిర్మాణం.

(సి) శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో హాస్పిటల్ బిల్డింగు నిర్మాణం.

పైవాటికి కంట్రాక్టు కాలపరిమితి: 1 సం॥ కంట్రాక్టు ఫారం: కె 2.

ధరావతు సొమ్ము డిపాజిట్టు: రు 15000

ఒక్కొక్క సెట్టుకు టెండరు షెడ్యూలు ఖరీదు } రు. 51/-

(సం) వి. సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

డి. వి. కే. రైల్వే ప్రాజెక్టులు
టెండరు నోటీసు
No. BR/KB/2 Dated 29-7-63

కొత్తవలస-కైలాసగిరి కొత్త రైల్వేలైను నిర్మించు నందర్భములో "అనంతగిరి మూడ్ సెక్షన్‌లో (1) 588 నెంబరుగల పెద్ద వంతెన (1×60'+1×100'+1×40' కొలతలుగలది) 262389 చెయిను వద్ద నిర్మించుటకున్నూ; (2) 594 నెంబరుగల పెద్ద వంతెన (1×80' కొలతలుగలది) 268836.33 చెయినువద్ద నిర్మించుటకున్నూ" అనుభవంగల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణయించిన ఫారములలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు 1963 సెప్టెంబరు 9 వ తేదీ ఉ॥ 10 గంటలవరకు అందుకొనబడి, అదేరోజు ఉ॥ 11 గంటలకు దిగువ సంతకముదారుని ఆఫీసువద్ద తెరువబడును. ఈ టెండరుకు ఎత్తెన్సు సొమ్ము రు. 4050/-

కంట్రాక్టు షరతులతోగూడిన టెండరు ఫారము వగైరా కావలసినవారు దిగువ సంతకపు దారుని ఆఫీసులో 1963 సెప్టెంబరు 8వ తేదీ పొద్దు పనిచేయు దినములలో ఏవైనా సమ ఫారం రు. 5/- (అయిదు రూపాయలు మాత్రం) ఈ సొమ్ము తిరుగు జమరాదు-చీఫ్ కాషియర్, డి. వి. కే. రైల్వే ప్రాజెక్టు, వాల్తేరు (ఆర్. ఎస్.) వారికి స్వయముగా గాని లేక మనియార్డరు ద్వారాగాని చెల్లించి, పొందినరశీదును ఈ ఆఫీసులో దాఖలుచేసి పొందవచ్చును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీరు.
డి. వి. కే. రైల్వేప్రాజెక్టు,
పి. ఓ. బొబ్బిలి, విశాఖపట్నంజిల్లా.

దక్షిణ రైల్వే
రిఫ్రెషింగ్ రూమ్సు-బంగ్లోలనందు యేర్పాటు

బంగ్లాలలో ఒక పడకగల ఒక రూమున్ను రెండు పడకలు గల ఒక రూమున్ను, మొత్తం రెండు రిఫ్రెషింగ్ రూములు ప్రయాణీకులు వాడుకొను నిమిత్తమై 1963 ఆగస్టు 1 వ తేదీనుండి అభిలషణీయం. వీనిని వాడుకొనుటకు చార్జీలు యీ క్రింది విధముగా నుండగలవు.

24 గంటలకుగాని దానిలోని భాగము నకు గాని

రెండుపడకల రిఫ్రెషింగు రూములో పడక ఒకటికి రు. 3/-వంతున

ఒంటిపడక రిఫ్రెషింగు రూములో పడకకు రు. 4/- వంతున.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
మద్రాసు-3.

కొత్త మర్ఫీ
మోడెల్ టిఎ/టియు 05
ఫ్రాండ్ • వియానో-కి స్వీప్
ధర రు. 330/-

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జులై 30.

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉప్పరగుండ్ హైదరాబాదు.

1. సన్నబియ్యం	64/72
2. దొడ్డుబియ్యం	50/53
3. అక్కుర్నూలుబియ్యం	53/58
4. సంబరు 19 బియ్యం	52/58
5. గొట్టి బియ్యం	45/46
6. నెం. 24 బియ్యం	
7. ఎన్. కె. కే. బియ్యం	
8. కముము బియ్యం	
9. కె. 12 బియ్యం	64/66
10. ఢిల్లీ భోగాలు బియ్యం	
11. తెల్ల కొన్నలు	39/44
12. వాస్తి కొన్నలు	29/38
13. నల్ల కొన్నలు	34/35.50
14. మక్క	142/148
15. కందులు	60/66
16. ఎర్ర కందులు	52/62
17. పెసలు	40/44
18. మినుములు	52/64
19. శనగలు	
20. తవగలు	44/47.50
21. ఉలవలు	30/31
22. బెల్లము	90/100
23. మిర్చి	220/285
24. చింతపండు	40/70
25. ఉల్లిగడ్డ	23/28.31
26. గోధుమలు	60/65
27. ఎర్ర గోధుమలు	
28. ఒతి గోధుమలు	53/55
29. కుసుమలు	4.50/47.50
30. నువ్వులు	80/95
31. ఇలాతి పలుకు నువ్వు	70/80
32. ఇలాతి నువ్వు పెద	105/107
33. ఆముదాలు	55/58.50
34. పత్తి గింజలు	4.50/36.50
35. నూనె	17.50
36. పెద్ద కందినువ్వు	86/88
37. చిన్న కందినువ్వు	76/78
38. మిపనువ్వు	85/91
39. కడగ నువ్వు	57/60
40. సిరిసిగడ నువ్వు	52.50/57
41. పెసరనువ్వు	72/73
42. పంక నువ్వు	47/48
43. ధనియాలు	55/70
44. ఇలాతికాయలు	60/70

వెండి మార్కెట్

హైదరాబాదు, జులై 30 నుమ్మదాల రామయ్యగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధిఅంబర్‌బజార్. హైదరాబాదు, పోస్ట్ నంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 233-00
2. „ 10 గ్రాములు	„ 2.35

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జులై 30

వెండి 1 కిలోగ్రా	రు. 238.00
వెండి (చిల్లరధర) 10 గ్రా.	„ 2.40

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా (100 కిలోగ్రాములు) రెడీ

రు. 176-00

వేరుశెనగపిండి

(72 కిలో గ్రాముల బస్తా) 30-00

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువూరు రు. 145.00

వేరుశెనగకాయలు

(మేలురకం పంట 80 కిలోగ్రాం)

బోల్డ	78-00
సుపీరియర్	79-00
ఎండుకాలపు పంట	76-00

కొబ్బరినూనె

(16.5 కిలోగ్రా.)

క్రూడ్ యం. యన్. రు. 48-50

మద్రాసు వార్తలు

దొంగ బజారులో సరుకులు కొనవద్దు

మొరార్జీ విజ్ఞప్తి

పాట్నా, జూలై 28: చీకటి బజారును నిర్మూలించవాల్సి ధరల పెరుగుదలను అరికట్టాలన్న దానిని పూర్తిగా బహిష్కరించటమే ఉత్తమ మార్గమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ చెప్పారు. లంచగొండితనం ముమ్మరం ఇతర దొంగచాటుపనులే చీకటి బజారు వ్యాపారమని వారన్నారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయ మైన సదాకత్ ఆశ్రమంలో కాంగ్రెసు సభ్యుల సమావేశంలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ వారు బియ్యం ధరలు పెరిగినట్టు ప్రజలు చేసిన ఫిర్యాదును గూర్చి ప్రస్తావించారు. ఆహార వస్తువుల ధరలను అరికట్టటంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని వారు కోరారు. ప్రజలు గోధుమలు తినటానికి అలవాటుపడితే బజారులో బియ్యం ధరలు తగ్గుతాయి వారు సూచించారు.

చీకటి బజారు వ్యాపారులను సంఘంనుండి బహిష్కరించాలని ప్రభుత్వం తీసుకునే చర్యలన్నిటికన్నా ఇదే ఎక్కువ ప్రయోజనకర మైనదని వారు తెల్పారు.

1961-62 రైలుప్రమాదాలు: కమీషనరు నివేదిక

న్యూఢిల్లీ, జులై 28: రైలుపట్టాలను స్థానం తప్పించడం, విపరీతమయిన వేగం, స్టేషను సిబ్బంది అజాగ్రత్త, మొదలైన కారణాలమూలంగా 1961-62 లో 14 రైలు ప్రమాదాలు జరిగాయి. 119 మంది మరణించారు: 484 మంది గాయపడ్డారు,

రైల్వేల భద్రతావిషయాలపై కమీషనరు విడుదలచేసిన నివేదిక లో ఈ విషయాలు తెలుపబడినవి రైళ్లకు, రైలుమార్గాలకు సంభవించిన మొత్తం నష్టం నిలువ రు. 15 లక్షలు. మొత్తం ఆ నివేదికలో అన్నిరకాల ప్రమాదాల సంఖ్య 7667 ఈ నివేదికయిన ప్రమాదాల నిరోధానికి తగిన సిఫార్సులను చేశారు. స్పీడోమీటర అమర్చు, వేగం హెచ్చించే అలవాటును మానివేయడం, మొదలయినవి.

మనిలా, జులై 29: మలయా ప్రధాని శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ నేడు ఇచ్చటికి చేరుకున్నారు.

మద్రాస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని ఎన్నిక

మద్రాస్, జులై 29: డాక్టర్ ఏ. లక్ష్మణాస్వామి మొదలియార్, శ్రీ టి. ఎస్. రామచంద్రన్, (ప్రొఫెసరు ఆర్.కృష్ణమూర్తి మద్రాస్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని ఎన్నిక పానెల్‌కు ఎన్నికైనారు. ఈమధ్యగిరినుండి ఒకటిని ఛాన్సలర్ ఉపాధ్యక్షులుగా నియమిస్తారు. ఇవాళ జరిగిన ఎన్నికలో పానెల్ సభ్యులు పైన ముగ్గురిని ఎన్నుకున్నారు. డాక్టర్ మొదలియార్‌కు 166 ఓట్లు, శ్రీ టి. ఎస్. రామచంద్రన్‌కు 44, (ప్రొఫెసరు ఆర్. కృష్ణమూర్తికి 42 ఓట్లు, శ్రీ దయానిధి రెడ్డికి 19, (ప్రొఫెసరు షణ్ముగమొదలియార్‌కు 14 ఓట్లు వచ్చాయి. డాక్టర్ మొదలియార్ 1942 ఆగస్టునుండి ఉపాధ్యక్షులుగా వుంటున్నారు.

ఆహారధాన్యాల రవాణా

మద్రాస్, జులై 29: ఆహార ధాన్యాల రవాణాపై 'హోల్డ్ కంట్రోలును' తీసివేయాలని మద్రాస్‌రాష్ట్రం ఆహారధాన్య వర కుల సంఘంవారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ధరలను ఆదుపులో వుంచుటకు అంతరమండల రవాణా నిషేధమార్గంగాదని, దేశానికి శ్రేయస్సుకూడా గాదని తెలియజేశారు.

చైనా ఓడ రాక

మద్రాస్, జులై 29: భారత్ నుండి 900 మంది చైనావారిని స్వదేశానికి చేర్చే నిమిత్తము చైనా ఓడ 'గువాంగ్‌హువా' ఇక్కడకుచేరి రేపు బయటనిలిచివుంటి బయాకా రేపు రేవులోకి రవచ్చును.

బషీర్‌బాబా కృషి

మద్రాసు, జులై 27: నంగిల్లు, పోనకల్లు, (విశ్వనాథపురం), కొత్తగూడెంలో సాయిబాబా మందిరాల నిర్మాణానికి కేరళ, తమిళనాడు, దక్షిణాగ్రప్రాంతములలో విధులు నేకరించి బషీర్‌బాబా మద్రాసు వచ్చారు కడప జిల్లా చెన్నూర్ నివాసి అయిన బషీర్‌బాబా ధ్యాన ప్రభావముతో శారీరక మానసికవ్యాధులను పోగొట్టుటలో ప్రసిద్ధిగా చినారు. త్యాగరాయనగర్, నందనవనంమధ్యనున్న మోడల్‌హౌస్ రోడ్ వదకొండవ నెంబరు గృహంలో శ్రీదివ కరస్వామి తేవర్ భవంతి లో బసచేసివున్నారు వారావు నెలరోజులు ఇక్కడ భక్తి ధ్యాన ప్రబోధములుచేసి, ఆంధ్రదేశంలోని రెండు మండి కార్యక్రమములకు కృషి కొనసాగిస్తారు.

వివాహం

మద్రాసు, జులై 29: డా॥ సి. సత్యనారాయణ దంపతులు తమ జ్యేష్ఠపుత్రుడు డా॥ సత్యకుమార్‌కు, గుంటూరు దాస్త్రుయుడు శ్రీ ఆర్. వి. వి. ఎస్. ప్రసాద్ కుమార్తె డా॥ స్వర్ణకుమారికి శుక్రవారంరోజు తిరువనూర్‌లో వివాహం జరిపించారు. ఈ సందర్భంగా నిన్న సాయంత్రం "హోటల్ అశోకా"లో జరిగిన విందుకు మద్రాసు గవర్నరు శ్రీ నిమ్మరాజ్‌చేఫ్, మంత్రులు తదితర ప్రముఖులు పలువురు హాజరయ్యారు. శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి చే సంగీత కచ్చేరికూడా జరిగింది.



మద్రాసు శంకరకాపర మేశ్వరి

కృష్ణాజిల్లా కాంగ్రెసు వ్యవహారాలు

సాంప్రదాయమైన పద్ధతిలో నడవలేదని శ్రీ చిట్టి విమర్శ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, జులై 30: గత 1½ సంవత్సరములనుండి జిల్లాకాంగ్రెసునందుగా వ్యవహారాలు స్తంభించివేయబడినవని, లోగడ అధ్యక్ష, కార్యదర్శుల కాలపామాలు సాంప్రదాయకమైన పద్ధతిలో జరుగలేదని కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మరుపీళ్లచిట్టి అన్నారు.

ఈనెల 24 వ ఇక్కడ శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన పట్టణ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ మరుపీళ్లచిట్టి యింకా యిలా అన్నారు. "అఖిలభారత కాంగ్రెసు సంఘం, దల్లాకాంగ్రెసు కార్యవర్గము ఆమోదింపంద కుండా తనంతటతానుజిల్లా లేక మండలకమిటీల మీద చర్యతీసుకొనుటకు అధికారంలేదు; ఇ చాలా అన్యాయం: అక్రమం. జిల్లాకాంగ్రెసు సంఘం: దాని ఉపసంఘాలు, మండలతాలు కార్యకర్తలు సమైక్యతతో పనిచేస్తూ, వ్యవహారము ను మనమే చూసుకుంటూ ప్రాబల్యమునకు లోనుకాకుండా ప్రజా కార్యక్రమాల సాధనకు కృషిచేయాలి."

శ్రీయుతులు చదలవాడ సిద్ధయ్య, జి. గడ్డ రాధాకృష్ణారెడ్డి, తవ్వా బుచ్చిరెడ్డి, వరసత్యం; కాకాని సత్యనారాయణరావుగారు మాట్లాడుతూ కార్యకర్తలంతా ఐకమత్యంగా పనిచేయాలని ఉద్బోధించారు.

నాగార్జునసాగర్ మహిళాభ్యుదయ మండలి

నాగార్జునసాగర్, జులై 27 సుమారు 700 మంది మహిళలు శ్రీ టి. భానుమతి రాజుల అధ్యక్షతన సమావేశమై క్రిందివారితో తమ మండలి నిర్వాహకులను ఎన్నుకున్నారు. శ్రీమతి (అధ్యక్షులు), డి. సరస్వతిదేవి, కమలాదేవిగార్లు (ఉపాధ్యక్షులు) ఆర్. భారతమ్మ (ప్రధాన కార్యదర్శి), ఇందిరలేఖ, శ్రీమతి ఎల్. లక్ష్మి, శ్రీమతి సుగుణారావు (కార్యదర్శులు), పశ్యరాంద్రుడు (కోశాధికారి) నైజర్లుగా ముగ్గురు—ఎన్నుకున్నారు.

శ్రీ ఎన్. అచ్చ చంద్రమూర్తి

అమలాపురం, జులై [illegible] తమ్మదేవరపల్లి [illegible]

ప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

1961-62 లో నికరలాభం తగ్గుదల

హైదరాబాద్, జూలై 30: ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు 1962 ఏప్రిల్ 31 నాటికి రావలసిన అప్పుల మొత్తము రు 1,25,35,669లు వున్నట్లు 1961-62 ఆడిట్ నివేదికద్వారా తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు శాసనసభకు ఆడిట్ నివేదికను సమర్పించారు.

అడ్వాన్సులు మూడుకోట్ల రూపాయలకు పైగా వున్నందున రాష్ట్రప్రభుత్వ సహాయపై ఆధారపడవలసి వస్తుందని కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది. కార్పొరేషన్ విర్చిడి ఆయి యున్న రసం వత్తరాలు అయినా ఇచ్చిన అప్పులు, రావలసిన బాకీలు 41.8%కు మించనందున ప్రభుత్వ సహాయం లేకుండా నిర్ణీత డివిడెండు ఇచ్చే అవకాశం కలుగుతుందని భావిస్తున్నారు.

కార్పొరేషన్‌కు అర్థికము సంవత్సరం నికర లాభము రు 6,48,104 లు రాగా 1961-62 వస్తులు చెల్లించకపోర్పుము నికరలాభము రు 6,36,078 లు తేలింది. డైరెక్టర్ల ప్రతిపాదన సమరించి రిజర్వు నిధికి రు 58,100 లు కేటాయించవలసి వుంది. షేర్లుకు రు 2,57,978 లు అవుతుంది. మిగిలిన మొత్తము రు 5,25,000 లు నిర్ణీత డివిడెంటు చెల్లించడానికి సరిపోదు. కనుక రాష్ట్ర ప్రభుత్వములో తక్కువగా రు 2,05,000 లను భర్తీ చేయవలసివుంది. 1961-62 ఆరువరకు రాష్ట్రప్రభుత్వం నిర్ణీత డివిడెండు చెల్లించే నిమిత్తము రు 16,18,700 లు ఇచ్చివుంది.

1959-60, 1960-61, 1961-62 సంవత్సరాలలో ఆదాయం ఖర్చుల వివరాలు వున్నాయి:

1959 – 60 లో ఆదాయం రు 7,77,865 ఖర్చు రు 82,758, నికరలాభం రు 6,9,5,107

1960-61 లో ఆదాయం రు 7,45,553, ఖర్చు రు 97,249 నికరలాభం రు 6,48 104.

1961-62 లో ఆదాయం రు. 9,88,316 ఖర్చు 3,52,238 నికరలాభం రు 6,36,078

ఆసక్తి ఫాయిదాలు చెల్లించవలసినందుకు కార్పొరేషన్ కార్పొరేషన్ చట్టం శక్షన్ 29 క్రింద ఏడు సంస్థలను స్వాధీనము చేసుకుంది. వీనుండి ఆసక్తి, ఫాయిదాల క్రింద రావలసిన మొత్తము రు 13,13,729 లు వుంది. 1959 ఫిబ్రవరిలో కార్పొరేషన్ జడచర్ల శ్రీ స్వదేశీ ఆయిల్‌మిల్లును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంస్థనుండి రావలసిన రు 8,32,935 గాక స్వాధీనము చేసుకున వుత్పన్నమైన నష్టి రు 1,90,000 అయింది. దీనిని కౌలుకు ఇచ్చేయత్నము ఇంతవరకు ఫలించలేదు. ఈ వ్యవహారంలో కార్పొరేషన్‌కు నాలుగైదు లక్షలు నష్టం వాటిల్లవచ్చునని అనుకుంటున్నారు.

28 గా॥ ల దొంగసారా స్వాధీనం

గుంటూరు, జూలై 29: మోటారు రబ్బరు ట్యూబులలో దొంగసారా తెస్తున్న 7 మందిని, స్థానిక ప్రొహిబిషన్ సబ్–ఇన్స్పెక్టరు శ్రీ ఎస్. ఎ ఖాదర్ అరెస్టుచేసి 28 గాలనుల దొంగసారాను స్వాధీనం చేసుకున్నారు. 7 గురిపై నా జ్యూడిషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేటుముందు చార్జిషీటు దాఖల్ చేయబడినది. (స్వ. వి.)

ఇద్దరు మాజీ-నాజీలు దేశం రహస్యాలను సోవియట్ రష్యాకు అందజేసినందుకుగాను పశ్చిమజర్మనీ సుప్రీంకోర్టువారు వారికి పదేసి సంవత్సరాల కఠినశిక్ష విధించారు. అందులో ఫెల్పీ అనే అతనిని కోర్టుకు తీసుకు వస్తుండగా పత్రికతో ముఖం కప్పుకున్నాడు. క్లైమెన్స్ అనే అతను తన చేతినంచితో ముఖం కనిపించకుండా చేశాడు. — యు.పి.ఐ.]

సరిహద్దుల్లో ప్రమాదంపై ఉన్నతస్థాయి చర్చలు

త్రివిధ సేనానులతో చవాన్ గోష్ఠి: నెహ్రూకు పరిస్థితి నివేదన

న్యూఢిల్లీ, జూలై 29:

భారత ఉత్తర సరిహద్దు పొడవునా కొన్నిరోజులుగా చైనీయులు పెద్దపెట్టున సాగిస్తున్న సైనిక సమీకరణగూర్చి నేడు ఇక్కడ ఉన్నతస్థాయి సమావేశాలలో చర్చలు జరిగాయి.

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ సాయంత్రం బాగా ప్రొద్దుపోయాక ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుని సరిహద్దు పరిస్థితిగూర్చి సమాలోచనలు జరిపారు. శ్రీ నెహ్రూ, శ్రీ చవాన్ తమ తమ సహచరులను ముగించుకుని ఈ వేళ రాజధానికి తిరిగి వచ్చారు.

శ్రీ నెహ్రూను కలుసు కునేముందు శ్రీ చవాన్ సుమారు రెండుగంటలకు పైగా త్రివిధసైన్యాధిపతులతో మంతనాలు జరిపారు. కేబినెట్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. ఖేరా, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఇది ఇట్లా ఉండగా చైనా తన సైనిక బలాలను అగ్రస్థానాలకు తరలించటం ఇంకా కొనసాగుతూనే ఉన్నదని భారత విదేశీవ్యవహారాలశాఖ ప్రతినిధి తెలియజేశారు

రక్షణావసరాల పెరుగుదల

రఘురామయ్య వివరణ

బొంబాయి, జూలై 29: చైనీయులు పెద్ద మొత్తం దాపురించినందువల్ల భారతదేశం రక్షణావసరాలు పెరిగాయని కేంద్రప్రభుత్వ రక్షణసామగ్రుల ఉత్పత్తిశాఖ సహాయమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు ఇక్కడ చెప్పారు.

"మనకు రకరకాల సామగ్రులు ఇతోధికంగా కావలసివస్తాయని ఖచ్చితంగా చెప్పవచ్చు. రక్షణసామగ్రుల ఉత్పత్తిని అధికంచేసేందుకు వ్యాపారరంగం సహకారం సమమిక్కిలిగా కావాలి" అని వారు అన్నారు.

అఖిలభారత వస్త్రోత్పత్తిదారుల సంస్థ సహకారంతో అఖిలభారత ఆటోమొబైల్స్, సంబంధ పరిశ్రమల సంఘం ఇక్కడ ఏర్పాటుచేసిన రక్షణసామగ్రుల ప్రదర్శన మండపానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ రఘురామయ్య పైవిధంగా వివరించారు.

రక్షణసామగ్రుల ఉత్పత్తిని విస్తరించే నిమిత్తం పౌర-రక్షణ రంగాలమధ్య ఇతోధికమైన సహకారం సాధించడానికి సిద్ధాంత సంబంధమైన అభ్యంతరాలు చేయలుగాని, ఏవోకొన్ని పరిమిత సందర్భాలలో తప్పించి భేదభావతకు సంబంధించిన అవరోధాలుగాని అడ్డు కారాదన్న ప్రభుత్వ విధానాన్ని శ్రీ రఘురామయ్య పునరుద్ఘాటించారు. ఆయుధాల ఉత్పత్తికి తోడ్పడటానికి ఇటీవల కొన్ని పరిశ్రమలను అనుమతించిన సంగతి పేర్కొంటూ, ఈ పరిశ్రమలు భవిష్యత్ అవసరాలను గూర్చి హామీలు కోరాయని తెల్పారు "చైనీయుల ఆలోచనా ధోరణి తెలుసుకోగలిగితే బాగుండు ననిపిస్తోంది." అని ఆయన చమత్కారంగా అన్నారు.

మనకు కావలసిన సరుకులను సాధ్యమైనంతవరకూ దేశంలోనే తయారుచెయ్యటం, విదేశీ సహాయం అవసరాలను వీలైనంతవరకూ తగ్గించటం ప్రభుత్వ విధానానికి మార్గదర్శకమైన సూత్రాలని సహాయ మంత్రి వివరించారు.

చైనా-సింహళ దేశాల నౌకా ఒప్పందం

శ్రీ లంక పార్లమెంటులో చర్చ

కొలంబో, జూలై 29: భారత – చైనా దేశాల సరిహద్దు తగాదా మళ్లీ తీవ్ర రూపం ధరిస్తూ ఉండటం దృష్ట్యా సింహళ-చైనాదేశాల నౌకా ఒప్పందం అనర్థాలకు కారణం కావచ్చునని ఫెడరల్ పార్టీ సభ్యుడు [illegible] ప్రధాని [illegible] ఉపయోగపడుతుంటే [illegible] కు [illegible] ప్రధాని [illegible] ఒప్పందాన్ని రద్దుచేసుకోలేదనీ, భారత-చైనా సరిహద్దు తగాదా లేనే కనుక త్రిపరూపం ధరిస్తే, చైనా నౌకలకు శ్రీలంక ఆశ్రయం ఇవ్వకతప్పదనీ శ్రీధర్మలింగం పేర్కొన్నారు.

చైనాకు శ్రీలంక ట్రాట్స్కీయిస్టు మద్దతు

భారత-చైనా సరిహద్దు వివాదలో చైనాను నిర్నిబంధంగా సమర్థిస్తూ ట్రాట్స్కీయిస్టు సభ్యుడొకరు నేడు సింహళ ప్రజాప్రతినిధుల సభలో ప్రసంగించారు.

భారతదేశంతో తనకుగల సరిహద్దు సమస్యను పరిష్కరించుకోవాలని చైనా వాంఛిస్తున్నదని, "అయితే ఈ సమస్యపై మంతనాలు జరపటం జవహర్లాల్ నెహ్రూకుగాని, భారతదేశానికిగాని ప్రయోజనకరం కాదు"నీ ట్రాట్స్కీయిస్టు లంక సమసమాజ్ పార్టీ సభ్యుడు శ్రీ ఎడ్మండ్ సమరకోడీ వాదించారు.

సరిహద్దు సమస్య అంటూ ఒకటి ఉండా అన్నదానంతో పరిస్థితి క్షీణించడానికి భారత ప్రభుత్వం సమ్మతించిందట. "విదేశీ సామ్రాజ్యవాదులతో స్నేహసంబంధాలు నిల్పుకొనడానికై తానేమి, వారి తోడ్పాటు పొందటానికై తానేమి భారతదేశానికి ఇది (సరిహద్దుసమస్య) చాలా అవసరం" అని కూడా ఆయన అన్నారు.

"ఈ వ్యవహారం యావత్తు కార్మిక సంస్థలకు, సోషలిస్టు పార్టీలకు, సోషలిస్టు ప్రభుత్వాలకు విస్పష్టంగానే ఉన్నా, సోవియట్ యూనియన్ ఈ సందర్భంలో ఇదమిత్థమైన వైఖరిని అనుసరించకపోవటమేకాక, చైనాకు వ్యతిరేకంగా ఆయుధాలు సరఫరా చెయ్యడానికి భారతదేశంతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలుపరిస్తానని సమర్థనకూడా చేసింది"నీ శ్రీ సమరకోటి వివరం వెల్లడించారు.

సరిహద్దు పరిస్థితి: అమెరికా ఆసక్తి

వాషింగ్టన్, జూలై 29: భారత సరిహద్దు సమీపాన చైనీయుల సన్నాహాలు ఇబ్బడిముబ్బడిగా కొనసాగుతున్నట్లు అమెరికాకు వార్తలు అందుతున్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

ఇదు మూలంగా ఏర్పడుతున్న పరిస్థితిని అమెరికా జాగ్రత్తగా గమనిస్తోందనికూడా ఆయన చెప్పారు

ఈ సమాచారాన్ని భారతప్రభుత్వమే అందజేసిందా? అని విలేఖరులు విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ రిచర్డ్ ఫిలిప్స్‌ను ప్రశ్నించారు.

శ్రీ ఫిలిప్స్ ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఇందులో కొంత సమాచారం భారత ప్రభుత్వం అందజేసి దీ, "మరికొంత విడిగా ఇతరత్రా సేకరించిందీ కలదు"నీ తెలియజేశారు.

చైనీయుల సైనిక సమీకరణ భారత సరిహద్దులో ఇదమిత్థంగా ఎక్కడ జరుగుతున్నదో చెప్పడానికి ఆయన నిరాకరించారు.

అమెరికా సైన్యాధిపతి అభిప్రాయం

సోవియట్ యూనియన్‌తో తకు తగాదా ఏర్పడిన కారణంగా చైనా "ఆసియాలో మళ్లీ సైనికరీత్యా ఉద్రిక్తత"ను రెచ్చగొట్టవచ్చునని అమెరికా సైన్యాధిపతి జనరల్ ఎర్ల్ జి. వీలర్ నేడు తెలియజేశారు.

శ్రీ వీలర్ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఇలా అన్నారు: "తాము నిజంగా వ్యతిరేకులమని శ్రీ క్రుశ్చేవ్‌కు నిరూపించడానికి వారు (చైనీయులు) ప్రయత్నించ వచ్చు. ఆగ్నేయ ఆసియామీద, ఫార్మోజామీద లేదా భారతదేశంమీద వారు మరికొంత వత్తిడి [illegible]

పాక్ సన్నాహాలు: చలీహా వివరణ

న్యూఢిల్లీ, జూలై 29: ఆస్సాంలోని సమస్యాభాసే, జైంతియా కొండలజిల్లా సరిహద్దులలో నూతన కార్చార్ పొడవునా తన సైనిక స్థావరాలను పాకిస్తాన్ పటిష్టం చేసుకుంటోందని ఆస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలీహా నేటి రాత్రి ఇక్కడ చెప్పారు. "సరిహద్దు పొడవునా వారు బంకర్లు త్రవ్వుకుంటున్నారని కూడా వార్తలుఅందాయి" అని ఆయన వివరించారు. శ్రీ చాలీహా నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు. 3 రోజులపాటు ఉంటారు చైనా, పాకిస్తాన్ దేశాలతో తమ రాష్ట్రానికి గల సరిహద్దులలో వెనకొని ఉన్న పరిస్థితిని ప్రధాన మంత్రికి తెలియజేయగలమని ఆయన పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

ఉత్తర సరిహద్దులలో చైనీయుల సైనిక సమీకరణగూర్చి అడుగగా శ్రీ చలీహా ఇలా అన్నారు: అవార్తలు యథార్థమే. కనుకనే మన జాగ్రత్తలో మనం ఉండాలి. ఈ సైనిక సమీకరణ కారణం లేకుండ కొనసాగదుకదా."

శ్రీ చాలీహా దేశీయ వ్యవహార మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌నుకూడా కలుసుకుంటారు.

సిక్కింలో రక్షణ ఏర్పాట్లు

కలకత్తా, జూలై 29: సిక్కిం సరిహద్దు ప్రాంతాలలో గనీ ఏర్పాట్లు కట్టుదిట్టంగా జరిగాయనీ, సరిహద్దులు దాటి ఎవరూ అక్రమంగా ప్రవేశించకుండా తగుచర్యలు తీసుకొనటం జరిగిందనీ సిక్కిం మహారాజకుమార్ నామ్‌గిల్ ఈవేళ ఇక్కడ చెప్పారు.

సిక్కిం గమనంచన్ తాలూకు సమావేశానికి హాజరయ్యేందుకు ఆయన ఇక్కడకువచ్చారు. సరిహద్దులలో చైనీయుల సైనిక కేంద్రీకరణగూర్చి అడుగగా "నేను ఏ విధంగానూ ఆందోళన చెందటంలేదు సిక్కిం ప్రజలు ప్రశాంతంగాను, మాంచి నిబ్బరంగాను ఉన్నారు." అని ఆయన సమాధానం చెప్పారు

భారత్‌కు తాయ్‌లెండ్ తోడ్పాటు

బాంగ్‌కాక్, జూలై 29: భారత ఉత్తర సరిహద్దులో ఇప్పుడు సైనిక సన్నాహాలుచేస్తున్న చైనాతో పోరాడటంలో భారతదేశానికి తమదేశం తోడ్పాటు ఎల్లప్పుడూ లభించగలదనీ, తమ ఉభయదేశాలకు చైనా "సామాన్య శత్రువు"నీ తాయ్‌లెండ్ ఉపప్రధాని, రక్షణమంత్రి అయిన జనరల్ థానం కిట్టికచోర్న్ గత రాత్రి ఇక్కడ అన్నారు.

భారత నౌకాబలాధికారి రేర్ అడ్మిరల్ ఎ. కె చటర్జీ గౌరవార్థం భారత రాయబారి శ్రీ నిరంజన్‌సింగ్ గిల్ ఇచ్చిన విందుకు హాజరైన సందర్భంలో తాయ్‌లెండ్ ఉపప్రధాని హామీ ఇచ్చారు.

ఎయిర్ ఇండియా వైకౌంట్లలో రాడార్లు

న్యూఢిల్లీ, జూలై 29 ఎయిర్ ఇండియా తమకు 13 వైకౌంట్ విమానాలలో [illegible]

నిరాయుధీకరణ సభకు ఫ్రాన్స్ సన్నాహాలు

అమెరికా, బ్రిటన్, రష్యాలకు ఆహ్వానాలు: డిగాల్ వెల్లడి; 'నిర్బంధసంధి అవసరంలేదు'

పారిస్, జూలై 29:

అణ్వస్త్ర నిరాయుధీకరణపై ముఖ్యంగా వాహన రాకెట్లను గురించిన అణ్వస్త్ర నిరాయుధీకరణ సమావేశానికి, అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్‌లను ఫ్రాన్స్ ఆహ్వానిస్తుందని అధ్యక్షుడు డిగాల్ నేడొక ప్రకటన చేశారు. సంవత్సరాంతంలోగా యీ మూడు దేశాలకు ఆహ్వానాలు పంపబడతాయని యీ ఏడాదిలో ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అధ్యక్షుడు పేర్కొన్నారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై యిటీవల జరిగిన త్రిపక్ష ఒడంబడికను 'భగ్నం' చేయజాలనందుకు ఫ్రాన్స్, కమ్యూనిస్టు చైనాలను దుయ్యబడుతూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావదా' నేడొక విమర్శన వ్యాసాన్ని ప్రకటించింది.

మాస్కోలో కిందటివారం సంతకాలైన పరిమిత అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడికకు అర్థంకుదురుతున్నదనిగాని, తేలు ఫ్రాన్స్ అమెరికాకు తీసుకలపెట్టుతున్నదని కావ భావించటం హాస్యాస్పదము అసంగతము కాగలదని ఆయన అన్నారు.

దాష్ట్రికపు సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న సోవియట్ కూటమి స్వేచ్ఛా స్వతంత్రానికి ప్రతిద్వంద్విగా నిలిచి ఉన్నంతవరకు ఫ్రాన్స్, అమెరికాలు, అట్లాంటిక్ రక్షణ కూటమిని అంటిపెట్టుకొని ఉండవలసిన అగత్యం ఉంటుందన్నారు.

వినాటికైనా సోవియట్‌తో హృదయపూర్వకమైన అంగీకారానికి రావటం సాధ్యం కాగలదనీ ఫ్రాన్స్ భావిస్తున్నదని ఆయన మరొక 'స్నేహము, అనుబంధము' మాటతో ముఖ్యాంశాలని తెలియచేశారు.

సమీపభవిష్యత్తులోనే, అమెరికా ఫ్రాన్స్‌ను హెచ్చరించగలదనిగాని, లేదా ఫ్రాన్స్ అమెరికాకు కీలుబొమ్మలపెట్టుతున్నదని కావ భావించటం హాస్యాస్పదము అసంగతము కాగలదని ఆయన అన్నారు.

దాష్ట్రికపు సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న సోవియట్ కూటమి స్వేచ్ఛా స్వతంత్రానికి ప్రతిద్వంద్విగా నిలిచి ఉన్నంతవరకు ఫ్రాన్స్, అమెరికాలు, అట్లాంటిక్ రక్షణ కూటమిని అంటిపెట్టుకొని ఉండవలసిన అగత్యం ఉంటుందన్నారు.

మాస్కోలో అమెరికా బ్రిటన్, రష్యాల మధ్య జరిగిన యిటీవలి చర్చలను ప్రస్తావించి అధ్యక్షుడు స్వయంగా ఒక నిర్యుద్ధ ప్రకటన చేశారు. కాబట్టి నిర్యుద్ధ ఒడంబడికలో ఫ్రాన్స్ పాల్గొనటం అనవసరమన్నారు.

అణ్వస్త్ర పరీక్షలను ఫ్రాన్స్ కొనసాగిస్తుందని డిగాల్ స్పష్టంగా చెప్పక పోయినప్పటికీ, అణ్వాయుధ కార్యక్రమాన్ని అభివృద్ధిపరచటానికి తాము కృషిసాగిస్తూనే ఉంటామని ఆయన విశదంచేశారు. మాస్కో అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒప్పందంపట్ల, ఆశించినలాభాలకంటె ఎక్కువ సౌముఖ్యాన్నే అధ్యక్షుడు ప్రదర్శించారు. ఆ ఒడంబడిక ఏ ఒక్కరికీ ముఖ్యంగా తరుకు అనంగీకారం కాజాలదన్నారు.

ఫ్రాన్స్ దానిని ఆమోదించినా 'జాగరిత మైందనిగూడా తెలిపారు.

ఫ్రెంచి - అమెరికన్ సంబంధాలు-డిగాల్ వివరణ

ఫ్రెంచి అమెరికన్ సంబంధాలను గురించిన ఒక ప్రశ్నకు అధ్యక్షుడు సమాధానమిస్తూ 'స్నేహము, అనుబంధము' అనటంలో ముఖ్యాంశాలని తెలియచేశారు.

సమీపభవిష్యత్తులోనే, అమెరికా ఫ్రాన్స్‌ను హెచ్చరించగలదనిగాని, లేదా ఫ్రాన్స్ అమెరికాకు కీలుబొమ్మలపెట్టుతున్నదని కావ భావించటం హాస్యాస్పదము అసంగతము కాగలదని ఆయన అన్నారు.

దాష్ట్రికపు సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న సోవియట్ కూటమి స్వేచ్ఛా స్వతంత్రానికి ప్రతిద్వంద్విగా నిలిచి ఉన్నంతవరకు ఫ్రాన్స్, అమెరికాలు, అట్లాంటిక్ రక్షణ కూటమిని అంటిపెట్టుకొని ఉండవలసిన అగత్యం ఉంటుందన్నారు.

వినాటికైనా సోవియట్‌తో హృదయపూర్వకమైన అంగీకారానికి రావటం సాధ్యం కాగలదనీ (ఫ్రాన్స్) భావిస్తున్నదని ఆయన [illegible]

అణ్వస్త్రపరీక్షల నిషేధపు ఒప్పందం: ఫ్రాన్స్‌కు ఆహ్వానం

జెనీవా, జూలై 29: అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై తాము కుదుర్చుకున్న ఒప్పందంతో ఫ్రాన్స్ కూడా చేరదగిస్తే, తాము ఫ్రాన్స్‌ను ఆహ్వానిస్తామని బ్రిటిష్ విదేశాంగ వ్యవహారాల సహాయమంత్రి పీటర్ థార్నీక్ తెలియజేశారు.

పెంచిఅణ్వాయుధపరీక్షలకు చైనానాయకుల మద్దతు

మాస్కో, జూలై 29: అణ్వస్త్ర పరీక్షలు కొనసాగించటం లేదా అణ్వాయుధాలకోసం అన్వేషణ సాగించటంలోను ఫ్రాన్స్‌కు తోడరుగు చైనానాయకులు బాహాటంగా మద్దతు యిస్తున్నారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావదా నేడు బహిరంగపరిచింది.

ప్రపంచ బూర్జువా సామ్రాజ్యవాదులు వారివారిసంకుచిత ప్రయోజనాలకు సిగ్గులేకుండా పరితపిస్తున్నారని 'ప్రావదా' వ్యాఖ్యాత శ్రీ వైరుకోవ్ యిందులో పేర్కొన్నారు.

అణ్వాస్త్రపరీక్షల నిషేధపు ఒప్పందం: ఫ్రాన్స్‌కు ఆహ్వానం

జెనీవా, జూలై 29: అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై తాము కుదుర్చుకున్న ఒప్పందంతో ఫ్రాన్స్ కూడా చేరదగిస్తే, తాము ఫ్రాన్స్‌ను ఆహ్వానిస్తామని బ్రిటిష్ విదేశాంగ వ్యవహారాల సహాయమంత్రి పీటర్ థార్నీక్ తెలియజేశారు.

ఆర్. కె. నెహ్రూతో చైనా విలేఖరివాగ్యుద్ధం

ప్రస్తుత ఉద్రిక్తస్థితికి భారత్ పై చైనా నెపం

బుడాపెస్టు, జూలై 29: భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు పత్రికాగోష్ఠి నడుస్తున్న సమయంలో, వారికి సమీపాన చైనా వార్తాసంస్థలకు బుడాపెస్టు ప్రతినిధికి మధ్య వాగ్యుద్ధం జరిగింది.

ప్రస్తుతం భారత్, చైనాలమధ్య ఉన్న ఉద్రిక్తస్థితికి భారతదేశమే కారణమని భారత్ భూభాగంపై భారత్ – బ్రిటన్ – అమెరికా దేశాలవారు సమిష్టి విన్యాసాలు జరిపటమే కారణమని నిర్బంధపెట్టిన చైనా విలేఖరి అనటం జరిగింది.

శ్రీ నెహ్రూ దాని వాదాలను ఖండించారు. సరిహద్దు సమీపంలో చైనా తన సేనలను కేంద్రీకరించివుంచిన కారణంగా భారత్ తన రక్షణశక్తిని పెంపొందించు కుంటున్నదని, ప్రస్తుతం భారతదేశంలో విదేశసేనలేవీ లేవని వారు తెల్పారు. భారత్ యిప్పటికీ తటస్థ విధానాన్నే అనుసరిస్తున్నదని స్పష్టంచేశారు.

చైనా విలేఖరి రాజకీయోపన్యాసం యివ్వటానికి ప్రారంభించగా శ్రీ నెహ్రూ పత్రికా గోష్ఠిలో పత్రికా ప్రతినిధులు ప్రశ్నలు మాత్రమే అడగాలికాని ఉపన్యాసాలు చేయరాదన్నారు.

గాలిగుమ్మటంపై పాకిస్తాన్ అనుమానం

కరాచీ, జూలై 29: భారతదేశం వదిలిన గాలిగుమ్మటం ఒకటి పశ్చిమపాకిస్తాన్‌లో పడగా, దానిని సైనిక సమాచారశాఖ వారలకు వంపించారు. మొన్న శుక్రవారంనాడు ఈ సంఘటన జరిగింది. ఈగాలి గుమ్మటంలో ట్రాన్సిస్టర్ ఒకటి వున్నదని పాకిస్తానీయులు అనుమానిస్తున్నారు.

గ్రామీణ పరిశ్రమల కార్యక్రమం

ప్రధాని త్రైసూత్ర ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 29: గ్రామాలను పారిశ్రామికవంతం చేసే కార్యక్రమం యొక్క వేగాన్ని పెంచి జనసమూహాలకు సంతోష సౌభాగ్యాలను సమకూర్చాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచట విజ్ఞప్తిచేశారు.

గ్రామీణ పరిశ్రమలపై రెండు రోజులు జరిగే సమావేశానికి వారు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామాలను పారిశ్రామికవంతంచేసే కార్యక్రమం సంతృప్తికరంగా ముందు సాగాలంటే అందుకు మూడు అంశాలను నెరవేర్చాలని ప్రధాని తెల్పారు. మొదటిది అన్నిటికన్నా ముఖ్యమైనది. భారీపెట్టుబడి గ్రామాలకు విద్యుత్ సరఫరాను కావించటం. రెండవది—గ్రామీణ ప్రాంతాలలో సమాచార సౌకర్యాలను మెరుగుపరచాలి. గ్రామాలను వినిమయ కేంద్రాలు, పట్టణాలతో కలిపే రోడ్లను నిర్మించాలి. మూడవది—ప్రజలకు ఆధునిక పరికరాలలో సామాన్యరకాలను వినియోగించటంలో ప్రాథమిక శిక్షణ నివ్వాలి.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా సభకు అధ్యక్షతవహించారు.

ఈ సమావేశాన్ని వ్యవసాయ మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసింది.

More Houses to live in
More Industries to make
the Nation self-sufficient
And they all need...



The country is growing in population and in wealth. More houses, more industries, more schools, more and bigger fields-all needing water and pumps to carry it to them.

Myers OR Wasp

PUMPS for every purpose.

In case the pump you need is not included in the list, do write to us.

WATER SUPPLY SPECIALISTS PVT. LTD.

HAND PUMPS
— for pumping water from wells or tube wells
— for use on ships or in mines
— for pumping oil
— for testing pipe lines or pressure vessels

POWER PUMPS
— Reciprocating pumps for medium or high heads
— Jet pumps for pumping water from deep wells or tube wells
— Centrifugal pumps for high and low heads
— Rotary pumps for pumping oil
— Pumps for pumping chemicals, milk, fruit juices, etc.

SPRAYERS
— Hand operated or power d[illegible] spraying disinfectants

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

R. O. C. No. CE/EST/TN/2/63 Date: 25—7—1963

ఈ క్రింద వివరించిన పనులకు సీలుచేసిన టెండర్లు డూప్లికేటులో 12-8-63 తేదీ సా॥ 4 గంటలలోగా తమకు చేరునట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు కోరుచున్నారు. ఇతర వివరములు దేవస్థానముల సివిల్ ఇంజనీర్ గోగర్భం డాంబర్కు, తిరుమల పోస్టు, తిరుపతి (మార్గం) వారి ద్వారా తెలిసికొనవచ్చును.

క్రమ సం.	పనిపేరు	ఎస్టిమేటు పరిమాణం	ప్రారంభపు ఎర్నెస్టు డిపాజిట్ మొత్తము	పని పూర్తి కావలసిన కాలము	టెండరు డాకు మెంటు ఖరీదు
1.	గోగర్భము ఆనకట్ట ప్రాంతంలో నీటి మునుగు ప్రాంతమునకు కంచెవేయుట	12,000 rft	రు. 1200	3 నెలలు	రు. 3-00
1 (ఎ)	గోగర్భము ఆనకట్ట ప్రాంతంలో నీటి మునుగు ప్రాంతమునకు కంచె వేయుట, స్థంభములు, ముళ్ళతీగ ఖరీదు మినహా.	12,000 rft	300	2 నెలలు	3-00
1 (బి)	నీటిమునుగు ప్రాంతమునకు కంచె వేయుటకు కలాయి పూసిన ముళ్ళతీగ సప్లయిచేయుట	320 హండ్రెడ్లు	600	1నెల	3-00
1 (సి)	గోగర్భం నీటిమునుగు ప్రాంతములో కంచె వేయుటకు 3"×3"×3/8" ఎం.ఎస్. ఆంగిల్సు సప్లయిచేయుట	24 టన్నులు	500	1నెల	3-00
2.	గోగర్భము ఆనకట్టకు హాండ్ రెయిల్స్ యేర్పాటుచేయుట	3,200 rft	800	3 నెలలు	3-00
2 (ఎ)	పైపులు, స్థంభాలు మినహా గోగర్భము ఆనకట్టవద్ద చేతి హాండ్‌రెయిల్స్ వేయుట	3,200 rft	120	2 నెలలు	3-00
2 (బి)	గోగర్భము ఆనకట్టకు హాండ్ రెయిల్స్ వేయుటకై 3" వ్యాసము బి.ఎస్. ఎస్. 'బి' క్లాసు జి.ఐ. పైపులు సప్లయిచేయుట	10,000 rft	500	1నెల	3-00
2 (సి)	గోగర్భము ఆనకట్టకు హాండ్ రెయిల్స్ వేయుటకై 3"×3"×3/8" ఎం.ఎస్. ఆంగిల్స్ సప్లయిచేయుట	175 హండ్రెడ్లు	250	1నెల	3-00
3.	గోగర్భం రిజర్వాయరుకు మళ్ళింపు కాలము నిర్మించుట	1,550 rft	1200	3 నెలలు	3-00
4.	బస్‌స్టాండు మిట్ట గృహములు కట్టుట	అయిదు ఇండ్లు గల మూడు బ్లాకులు లేక అయిదు ఇండ్లు గల ఒక బ్లాకు	1050	4	5-00
5.	తంకమిట్ట – దక్షిణపు ఎక్సటెన్షన్‌నందు పలి చైపు పలయా కారపు రోడ్డు ఏర్పాటు చేయుట	2,250 అడుగులు	1200	3 నెలలు	5-00
6.	తంకుమిట్ట – ఎక్సటెన్షన్ నందు 88 నుండి 95నెంబరు కాటేజీల ముందు రోడ్డును మెటల్డ్ రోడ్డు చేయుట	600 rft	180	3 నెలలు	3-00
7.	కొత్త సత్రంనుండి కల్యాణకట్ట సభ్యుల నివాసములకు మట్టి రోడ్డు వేయుట	1,000 rft	180	3 నెలలు	3-00
8.	కాటేజీలను కట్టుట	100నెంబర్లు	—	—	—
	టెండరు ఒకటికి 5 లేక 5తో పెంచదగు సంఖ్యలో కట్టుటకు	5 నెంబర్లు	1500	6 నెలలు	4-00
9.	—డిటో—	20నెంబర్లు	—	—	—
	(బేస్‌మెంటు పైభాగం)	5 నెంబర్లు	1000	4నెలలు	4-00
10.	12 గృహముల బ్లాకు కట్టుట (ఒకటి లేక రెండు బ్లాకులకు టెండరు పెట్ట వలయును)	2 నెంబర్లు	—	—	—
		1 నెంబరు	800	6 నెలలు	4-

నేటి పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ శుద్ధ దశమి

1963 సం॥ జూలై 31 బుధవారం

బు॥ ధశమి ప॥ 12-20; అనూరాధ పా॥ 5-36; వర్జ్యం రా॥ 11-43 ల 1-28 కు.

శు॥ ఏకాదశి ఆగస్టు 1 గురువారం

గు॥ ఏకాదశి ప॥ 2-2; జ్యేష్ఠ పా॥ 7-49; వర్జ్యం తె॥ 4-22 ల.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
కడవర యుపకియను. తన మనంబునకగు దా
నొరులకు: నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములు కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ శ్రావణ శుద్ధ దశమి బుధవారం

చైనా దుస్తంత్రం

1962 అక్టోబరులో చైనా భారత దేశంమీద దాడిచేసింది; 1963 అక్టోబరు సమీపిస్తున్న దనగానే భారత సరిహద్దులలో తిరిగి అత్యధిక సంఖ్యలో చైనా సైనికబలాల సమీకరణ కొనసాగుతున్నది. ఈ సేనలను ఇట్లా చేర్పడం భారత ప్రభుత్వాన్ని భయపెట్టడానికే కావచ్చు; లేదా, తిరిగి దాడి చేయడం కోసమే కావచ్చు. ఎందుకోసం చైనా ఇట్లా చేస్తున్నప్పటికీ, భారత దేశం మాత్రం అన్నింటికీ సిద్ధపడవలసి వున్నదనడంలో మాత్రం సందేహానికి తావులేదు; ఏ పరిస్థితినైనా ఎదుర్కోడానికి విధిగా సిద్ధపడివుండాలి.

ఇక్కడి ఒక విషయం కూడ గ్రహించవలసి వున్నది. గత సంవత్సరం దండయాత్ర జరిగినప్పుడు చైనా ఒక్కటే ఆ పని చేసింది; ఇప్పుడు చైనా ప్రోత్సాహంతో పాకిస్తాన్ కూడా ఏదో చేద్దామని సిద్ధపడుతున్నట్లు వెలిగిరావస్తున్నది. ఇటు కాశ్మీర్ యుద్ధవిరమణ సరిహద్దు పొడవునా, అటు అస్సాం, త్రిపుర మొదలైన పెద్ద చిన్న రాష్ట్రాల సరిహద్దుల సమీపంలోను పాకిస్తాన్ తన సైన్యాలను సమీకరిస్తున్నది; కొన్ని దోట్లగెరిల్లాదళాలను సైతం పాకిస్తాన్ కేంద్రీకరిస్తూ వుండడం, వారికి శిక్షణ ఇవ్వడానికి చైనా ముందుకు రావడం చూస్తే, చైనా మన భూభాగం మీద పడడానికేగాక పాకిస్తాన్ చేత భారత దేశానికి పెద్దదిక్కు కలిగించాలని ప్రయత్నించడం కూడ చేస్తుందేమో ననిపిస్తున్నది. ఆపరిస్థితిలో భారత దేశం కొంత ఇరకాటంలో పడి ఒక్కరంగంలోగాక పలుచోట్ల శత్రుమూకలను తట్టుకోవలసి వచ్చినా రావచ్చు.

భారత ప్రభుత్వం ఇన్ని విషయాలను ఆలోచించుకోకుండా పూరికే కూర్చున్నదని ఎవరూ అనరు; అంతేగాక 1962 దండయాత్ర అనంతరం చైనా తాకిడికి తట్టుకునేందుకు వీలైనశక్తిని సమకూర్చుకోడానికి ప్రయత్నం చేయడం లేదని కూడ ఎవరూ భావించరు. అయితే ఈ శక్తిని సమకూర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు కొన్ని తెచ్చిపెట్టుకునే [illegible]

కొని తీరా [illegible] వచ్చి విమానం పడిన తర్వాత (చేతులు కాలిన తర్వాత...ఏదో చేసినట్లు) మీరా మీరా అని పరుగులెట్టడం జరిగింది. ఇప్పుడు కూడ అట్టి విధానాలు మన దేశ బలాభివృద్ధి కార్యక్రమాలకు అడ్డురాకుండా చూసుకోవాలి. దేశ స్వాతంత్ర్య రక్షణకన్నా ఇతరత పవిత్రతధర్మం ఏ దేశానికీ ఎప్పుడూ వుండదు; వుండబోదు; తక్కినవన్నీ అల్ప ధర్మాలు; ఆ అల్ప ధర్మాలకోసం అత్యప్రధానమైన దేశ స్వాతంత్ర్య సంరక్షణ ధర్మంపట్ల అలసత్వం కూడదు. అందుచేత ముందు ఏర్పడనున్న ముప్పు విషయంలో తగినంత జాగరూకత అవసరమని వేరుగా చెప్పవలసిన పనిలేదు.

ఇప్పుడు మనకున్న స్వల్ప వ్యవధిలో మిత్రరాజ్యాల నుంచి సాధ్యమైన, పటుతరమైన సమస్త బలసంపదను త్వరితగతిని సేకరించుకోవడమే ప్రధానకర్తవ్యం.

అరబ్ విమాన ప్రమాదం

మరి మూడు శవాల అచూకీ

బొంబాయి, జూలై 30: అరబ్ రిపబ్లిక్ జెట్ విమాన ప్రమాదంలో బలి అయిపోయిన వారికోసం కొనసాగుతున్న అన్వేషణ నేడు మరి మూడు శవాలు బయటపడ్డాయి.

దీనితో ఇంతవరకు ఎనిమిదిమంది ప్రయాణీకుల భౌతికదేహాలు కన్పించినట్లవుతున్నది.

ఈ జరిగిన ప్రమాదాని గురించి శోధించడానికి తటస్థపు మండి 5 గురు నైపుణ్యవిధులు బొంబాయికి వచ్చారు. వీరు ఇక్కడ ఒక వారంరోజులు వుంటారు.

ఇప్పుడు ఈ జరుపుతున్న గాలింపులో దొరికిన అన్నిశవాలు నీళ్లలో ఆయిపోయివున్నాయి. బాగా వర్షం కురుస్తున్నందువల్ల అన్వేషణ కార్యక్రమం కొంచెం మందకొడిగా సాగుతోంది. భారత నౌకాదళం తాలూకు నాల్గు నౌకలు ఇందులో పాల్గొంటున్నాయి.

విషాద ఉదంతం

మొన్న ఆదివారంనాడు జరిగిన ప్రమాదంలో సౌదీ అరేబియన్ విమానంలో వున్న అరబ్ యియర్‌లైన్స్ అధికారి సలహాదారుడు శ్రీ హెచ్. ముస్తఫా అనే అయనగూడా మరణించినట్లు తెలుస్తున్నది. ఆయన గూడా తన భార్య ఆమెతో కలిసి ప్రయాణించేరు. హాంకాంగ్‌నుంచి బొంబాయికి వస్తున్నారు ఈ వార్త నేడు రూడి అయిన తర్వాత ఆయన భార్య, ఇద్దరుకుర్రవాళ్లు బొంబాయినుంచి కైరోకు బయలుదేరుతున్నారు. శ్రీ ముస్తఫా 1960 నుండి బొంబాయిలో అరబ్ యియర్‌లైన్స్ ఉద్యోగానివిచేస్తున్నారు.

ఈ ప్రమాదంలో మరణించినవారి అన్వేషణ జరుగుతున్న సందర్భంలో ఆ విమానంలో తన యజమానితో ప్రయాణంచేసి వుండిన ఒక పెంపుడుకుక్క తలకు శవం గూడా కన్పించింది ఆ యజమాని ఎవరో అంతు తెలియడం లేదు.

రెండు రాజ్యాంగ సవరణ బిల్లులు

శాసనసభ ఆమోదం

హైదరాబాదు, జూలై 28—15 వ 16 వ రాజ్యాంగ సవరణ బిల్లులను భారత పరిచే రెండు అధికార తీర్మానాలను నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించింది. ఈ తీర్మానాలను ఇటీవల పార్లమెంటు ఆమోదించింది.

మొదటి బిల్లు న్యాయమూర్తుల నియామకం, సవరణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని పౌర శాఖోద్యోగుల బర్తరఫ్ లేక తొలగింపుకు సంబంధించిన విషయాలను తదితర విషయాలను సవరిస్తున్నది.

రెండవబిల్లు పార్లమెంటు లేక రాష్ట్ర శాసనసభకు పోటీ చేయదలచిన అభ్యర్థి, ఎన్నికైన సభ్యుల తీసుకోవలసిన ప్రమాణ స్వీకారానికి సంబంధించిన అంశాలను సవరిస్తున్నది.

మొదటి అధికార తీర్మానంపై ఓట్లు తీసుకొనగా 86 మంది అనుకూలంగా 37 మంది ప్రతికూలంగా ఓటు వేశారు రెండవ దానిని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పొరంభంలో సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 15 వ రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించి శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య (ఇ) చేసిన సవరణను త్రోసిపుచ్చారు.

పొగాకు ఎగుమతిద్వారా విదేశీద్రవ్యం ఆర్జన

ఆంధ్రనుండి 1961-62 లో రూ 12 కోట్ల 24 లక్షలు

హైదరాబాద్, జూలై 30: ఆంధ్రప్రదేశ్ పుట్టితి అయిన నల్లరేగడి యాపొగాకు ద్వారా 1961-62 లో రు॥ 34,63,088 లు విదేశీ ద్రవ్యము [illegible]

దేశసంరక్షణకోసమే సైనిక బలాభివృద్ధి

దాడికోసం కాదని రాష్ట్రపతి వివరణ: జిల్లాపరిషత్ భవనాలకు ప్రారంభోత్సవం

విజయవాడ, జూలై 30:

ఇష్టంలేకపోయినా భారత్ తన రక్షణ బలాలను అభివృద్ధి చేసుకోవలసివచ్చింది; ఇది దాడి చేసేందుకు కాదు; దాడి నుండి రక్షణకు మాత్రమేనని భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నిన్న ఇక్కడ చెప్పారు.

జిల్లాపరిషత్ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఇంకా ఇలా అన్నారు.

"ఇప్పటికిప్పుడు భారతీయులందరూ కలకాలం జీవించనీవా, పొరుగుదేశాలైన చైనా, పాకిస్తాన్‌లతో విభేదాలు పరిష్కారం కాకపోవడం విచారకరమే. భారత్ తన రక్షణబలాలను అభివృద్ధిపరచవలసి వస్తోంది.

మనము ఎవరితోనైతే సహజీవనం పూర్వకంగా ఉండదలచామో, అదేశాలైనవైన పాకిస్తాన్‌తో మన విభేదాలు యింకా పరిష్కారంకాకుండా వుండడము దురదృష్టకరం. ఈ విభేదాలను గౌరవప్రదంగా పరిష్కరించుకునేందుకు ఎంతకాలమో మనము శక్తివంచన లేకుండా ప్రయత్నించాము. ఈ విభేదాలు శాంతి, సుస్థిరాభివృద్ధిపూర్వకమైన వాతావరణములో పరిష్కరించుకోబడలి; కాని బెదిరింపులు, బహిరంగ వాతావరణంలో కాదు. సంపూర్ణమైన ఈ ప్రమాదంలో మనం మన సేనల్ని కాపాడుకోవలసివున్నది. మనకు శక్తి లేకపోయినప్పటికీ మన రక్షణ బలాలను ఒకరిపై దాడికాక, దాడినుండి మనల్నిమనుకోడానికి అభివృద్ధిపరచుకోవలసి వచ్చింది. చైనా పాకిస్తాన్‌లతోటి మన విభేదాలు శాంతియుతమార్గాలద్వారా పరిష్కరించుకోబడుతవని నేనింకా ఆశిస్తున్నాను. అయినప్పటికీ మనము మన జాగ్రత్తలో వుండాలి.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంలో మాస్కోలో కుదిరిన పాక్షికఒప్పందం శాశ్వత శాంతిస్థాపనకు మొదటి మెట్టు. ప్రపంచాన్ని ముప్పు సమస్యనుండి ఈ ఒప్పందంకొంత రక్షించగలిగింది. ప్రపంచము ముప్పు మాదకరకు దూ వుండకుండునని, నిరాయుధీకరణ జరుగవచ్చుననే ఆశాభావాన్ని కల్పించింది. ఈ పాక్షిక ఒప్పందం, సైన్యాదేశాలు కలసిమెసి స్వేచ్ఛగా వుండాలన్న లక్ష్యాన్ని మనము చేరుకోగలందుకు ఇతర చర్యలకుకూడా దారి తీయాలి.

మనిషి మనిషికిమధ్య సమైక్యత అత్యంత ముఖ్యము. అన్నివిధాల తారతమ్యాలు పోవాలి. విచ్ఛిన్న కారణాలు చెలరేగినప్పుడంతా దేశము కష్టనష్టాలకు గురయింది. దేశప్రజలంతా సమైక్యంగావుండి, అంతర్జాతీయంగా సమైక్యతకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినప్పుడు దేశము పురోగమించింది. మారుపుడి నెమడనీ పిల్లడు ఉపేక్షించరాదు.

వివిధ, ఆర్థిక ప్రయోజనాలు ఎగిరాలంటూ చాలామంది విమర్శిస్తున్నారు వీని నివారణోపాయము ప్రతి స్త్రీ లేదా పురుషుడిలోను ఉంది. ఎదుకంటే సంస్కరణ మనే ప్రతిదీ వ్యక్తి నుండే ప్రారంభమవాలి. ప్రతివ్యక్తీ తనను తాను యోజనాన్ని చూసుకుంటున్నాడా లేక దేశ శ్రేయస్సు కోసం కూడా పని చేస్తున్నాడా అనేది చూసుకోవాలి. ఇంకా చాలామంది దురాభిప్రాయాలకు లోనవుతూనే వున్నారు. ఈ దురభిప్రాయాలను పారగొట్టు కుంటేనే గాని తాము [illegible] విద్యాప్రతులమని చెప్పుకోజాలరు చాలామంది జీవితపు ఒడుదుడుకుల కొట్టుపోతూ శాంతి అనేది లేకుండా వుంటున్నారు మనో

వ్యవసాయోత్పత్తి తగ్గుదలధరల పెరుగుదల

ప్రణాళికాసంఘ సలహా మండలి ఆందోళన

న్యూఢిల్లీ, జూలై 28: ప్రణాళికాసంఘం తాలూకు సలహామండలి నేడు సమావేశమైనప్పుడు దేశంలోని ఆహారపరిస్థితి పరిశీలనకు వచ్చింది. వచ్చే రెండునెలలకు, [illegible] రాగల ఎంటలకాలానికి, అవసరించే ఆహారధాన్యాలకు సంబంధించిన అంశాలను చర్చించినట్లు తెలిసింది.

వ్యవసాయోత్పత్తి తగ్గుదల పెరుగుతున్న ఆహారధరలు, నేటి ఈ సంఘం ఆందోళన నెల్కొల్పించింది. సెప్టెంబరులో జాతీయాభివృద్ధిమండలి సమావేశమయ్యేలోగా మళ్లీ ఒకసారి ఈ సంఘం సమావేశమై వ్యవసాయోత్పత్తి తగ్గుదలగురించి చర్చిస్తుంది. అప్పటి ప్రణాళికాసంఘం వ్యవసాయాభివృద్ధిదాల నిధులను పరిశీలించడం పూర్తవుతుంది.

భారత్‌తో సమిష్టి విపణి మంతనాలు

డా॥ లస్కీకు మంత్రి మండలి ఆదేశం

బ్రస్సెల్స్, జూలై 29: సమిష్టి విపణితో భారతదేశం వ్యాపార సమస్యలను గూర్చి మంతనాలు జరపడానికి బ్రస్సెల్సులోని భారత ప్రతినిధిని కలుసుకోవలసిందిగా విపణి తాలూకు మంత్రుల మండలి తమ అధ్యక్షుడు డా॥ జోసఫ్ లస్కీను కోరింది. డా॥ లస్కీ బెల్జియం విదేశాంగ మంత్రి.

ఈ రోజున వీరి ఆదేశం ప్రకారం భారత ప్రతినిధి శ్రీ కె. బి. లాలీను కలుసుకొని, భారతదేశం వ్యాపారాన్ని గురించి అక్టోబరులోగా సమిష్టి విపణి ఒక నిర్ణయానికి రావలసిందని ఆయనకు తెలియజేస్తారు.

భారతదేశం తన వాణిజ్య సమస్యలను గురించి విపణి మంత్రులకు ఒక మెమొరాండంను అందజేసింది. దీనిమీద మంత్రులు ఇప్పుడు చర్చలు సాగిస్తున్నారు. సెప్టెంబరు నాటికి అందులోని అంశాలపై తమ అభిప్రాయాలను తమ తమ ప్రభుత్వాలకు అందజేస్తారు.

భారతదేశం తన మెమొరాండంలో టారిఫ్ రాహితీలను గూర్చి విన్నవించుకున్నట్లుతెలుస్తున్నది.

యెమెన్ అధ్యక్షునిపై హత్యాప్రయత్నం

ఏడెన్, జూలై 29: ఎమెన్ అధ్యక్షుడు శ్రీ సలాల్‌పై గతవారంలో హత్యాప్రయత్నం జరిగినట్లు ఇచ్చట వార్తాపత్రికలు వ్రాస్తున్నాయి.

ఎరో ఒక అభివృద్ధి నిరోధకుడు ఈ ప్రయత్నం చేశాడని, కారులో బాంబు పేలుడు, శ్రీ సలాల్ అంగరక్షకుడు ఆ పాంతకుణ్ణి కాల్చివేసినట్లు గూడా ఈ వార్తల వలన తెలుస్తున్నది.

ఇరాక్‌లో భూకంపం

టెహ్రాన్, జూలై 29: ఇరాక్‌లో గగుంఅనే గ్రామంలో భూకంపంవచ్చి చాలా ఇళ్లు కూలిపోయినవి.

ఆంధ్రప్రదేశ్ అమ్మకాల పన్ను చట్టానికి సవరణలు

శాసనసభలో చర్చ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29: రాష్ట్రానికి అదనముగా రు 2 కోటలాదాయం సమకూర్చే ఆంధ్రప్రదేశ్ సాధారణ విక్రయంపన్ను (సవరణ) బిల్లుపై రాష్ట్ర శాసనసభ నేటి సాయంత్రము సరిశీలన ప్రారంభించింది. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి జులై 23 న సెలెక్టు కమిటీని నేదికను సమర్పించి వున్నారు

బిల్లుపై చర్చను ఉపక్రమిస్తూ వర్తకులను హింసించేందుకు వీలుగా ఈ బిల్లు అధికారులకు ఎక్కువ అధికారాలు ఇస్తోందని శ్రీ అబ్బయ్యారి సిద్ధేశ్వరరావు అన్నారు.

"కొన్నిసార్లు పన్ను లగ్గించిన ఇంకా అధికంగా పన్ను హెచ్చింపుజరిగింది. ప్రభుత్వము ముందు పన్ను ఎగవేతను అరికట్టుటకు చూసుకోవలె. పన్నుల భారము పెరిగినందు వల్ల విక్రయం పన్ను అధికంగా ఎల్లాగోపన్ను నది ఈబిల్లువలన ప్రజల ఇబ్బందులు అధికమవుతాయి 1953 నుండి జీవనమూల్యము, నిత్యావసరాలు పెరిగి ప్రజలు దుర్భరస్థితిలో నడుపుతున్నారు గతనాలుగేండ్లలోనే నిత్యావసరాల ఆదాయం రెట్టింపు అయింది తత్ఫలితంగా కేంద్రాలు హింసకు సాధనాలుగా తయారు అయ్యాయి. ప్రభుత్వము, వర్తకులమధ్య ఒక లైజాన్ ఆఫీసరు వుండాలి" అని శ్రీ సిద్ధేశ్వరరావు చెప్పారు.

శ్రీ కొత్తూరు సీతయ్యగారు, (కాంగ్రెస్) ఈ సవరణబిల్లు వర్తకులకు కొంత వరకు మేలు అని చెప్పటానికి వీలేదు లేదనీ, అయితే ఇంకా సవరించవలసిన లోపాలు వున్నాయనీ అన్నారు.

"ఆగస్టు 1 నుండి పట్టం అమల్లోకి వస్తుందంటున్నారు. అయితే ఇంత వరకు నిబంధనలు, పారాలు తయారుగా లేదు పట్టం అమలుకు కనీసము మరో 15 రోజులు వాయిదావేయాలి" అని అన్నారు.

శ్రీ వి విలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ శాసనసభ జరుగుతుండగానే పన్ను లకు భయంగా వుంటోందనీ, ఇటీవల ఎన్నులు విధించని మాదేశమే లేదని అన్నారు. తక్కిన కేంద్రాలకు ఇనీతి కేంద్రాలుగా శ్రీ వాసిలాల వర్ణించారు.

ఇంకా సభ్యులు మాట్లాడుతూ వుండగానే సమావేశం మంగళవారంఉదయం 8-30 లకు వాయిదాపడింది.

మాస్కో సంధిపాఠం చైనాలో ప్రకటన

ఒప్పందంపై పెకింగ్ పత్రికల విమర్శ

పెకింగ్, జూలై 29: అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్నిగూర్చిన మాస్కో ఒప్పందం పాఠాన్ని నేడు చైనా ప్రకటించింది.

అంతేగాక ఆ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌లు చేసిన ప్రసంగాలలోని కొన్ని భాగాలనుగూడా ప్రకటించింది.

ఆ తర్వాత పెకింగ్ పత్రికలు ఈ సంధి సంబంధించిన వార్తలను ప్రకటించడం మొదలు పెట్టాయి. "అణ్వస్త్ర వ్యవహారంలో గుర్తు పెట్టదగ్గతులు" అన్న పద్దతిలో శీర్షికలు పెట్టాయి

గుండ్లు దూరని రైలు పెట్టెల సప్లయి

గౌహతి, జూలై 28: ప్రయాణికుల రైళ్లకు అర్జంటుగా వెళ్లే సాయుధ పిట్టబండికి గను ఉద్దేశించిన క్రొత్తరకం రైలుపెట్టెలు ఎనిమిదింటిని ఈశాన్య సరిహద్దు రైల్వేకు ఇచ్చేందుకు రైల్వేబోర్డు సప్లయి చేసింది. వీటిపై తుపాకులు ప్రేల్చినా వీటిలోకి గుండ్లు దూరవు నాగాంధ్ర హింసలు సంచరించే రెండు ప్రాంతాలలో వీటిని ఉపయోగిస్తారు. ఒక్కొక్క పెట్టెలో 25 మంది సాధ సైనికులు వుంటారు. ప్రతిరైలుకు రెండు పెట్టెలు తగిలిస్తారు.

ఆహారధాన్యాల ధరల పెరుగుదల కారణాలపరిశీలన

దేశంలో అత్యంత ఆందోళనకు దారితీయుచున్న ఆహార ధాన్యముల ధరలను గురించి సమగ్రంగా పరిశీలించి, పరిష్కరించుకోవలసిన సమయం వచ్చింది. భారత ప్రభుత్వము, ప్లానింగ్ కమీషన్, దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు, ఈ సమస్య గురించి కలవరపడుచున్నవి. ప్రభుత్వ వర్గాలు మాత్రం దేశంలో ధరలు పెరిగినందుకు ఆందోళన ప్రకటిస్తూ, ఈ పెరుగుదలకు కారకులు వర్తకులని నిందిస్తున్నవి.

కంట్రోల్స్ పెట్టవలసి వస్తుందని వర్తకులను హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికలోని ఔచిత్యం బోధపడుటలేదు. ఈ సమస్య ప్రభుత్వానికి, వర్తకులకు మాత్రమే సంబంధించినట్టిదికాదు. దేశం మొత్తానికి సంబంధించిన వ్యవహారమిది.

ప్రభుత్వ ప్రకటనల ప్రకారం చెప్పాలంటే, 1962 డిసెంబరు 63 జనవరి నెలల్లో సరుసుమైన ధరలు ఉన్నవట. ఇపుడు అనగా జూన్ మాసాంతమునకు 8.8 శాతం పెరుగుదల కన్పిస్తున్నదట. ఇది దేశం మొత్తములో సగటు పెరుగుదలగా భావించవలసిన వారు ప్రభుత్వమా? వర్తకులా?

ధరల పెరుగులకు దారి తీస్తున్న ముఖ్య కారణములలో ఒకటి వ్యాగనుల సరఫరా. వ్యాగనుల సరఫరా సకాలంలో సవ్యంగా లేనందున తరుగు ప్రాంతములలో ధరలు మరింత పెరుగుచున్నవి. ఈ సమస్య ఆంధ్రలో ఒక బాధకరమైన సమస్యగా తయారైనది. ప్రతి సంవత్సరం బియ్యం ఆంధ్రనుండి కేరళ, మైసూరు, మద్రాసు రాష్ట్రములకు వెళ్తుంటాయి. ఆ మూడు రాష్ట్రములలో ధరలు ఆంధ్రనుండి బియ్యం ఎగుమతులపై ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. వ్యాగన్ల సరఫరా మందగించిన దనగానే అచటి ధరలు పైకి చూస్తాయి. కేంద్ర ప్రభుత్వమునకు ఎన్ని పర్యాయములు విన్నవించుకొనినా ఈ సమస్యను పరిష్కరించలేక పోతున్నది. ఈ రాష్ట్రంలోని మిల్లర్లకు తమ తమ స్టేషన్లలో వ్యాగనుల సరఫరా జరుగనందున బస్తా దూర ప్రాంతములకు అనగా రాయలసీమకు కూడ సరుకు లారీలపై తోలుకువెళ్ళి, అచటి స్టేషన్ల నుండి ఎగుమతులు చేస్తున్నారు. అందు వలన మిల్లర్లు అకారణంగా వ్యాగనుకు సుమారు రెండు వందల రూపాయల దనుక వెచ్చిస్తున్నారు. అంటే కాకుండా ప్రస్తుత తండ్రికిరాని రైల్వేలోఅమలులో యున్నఇంటెంట్లు రిజిస్ట్రేషన్ పద్ధతి కూడ తృప్తికరంగాలేదు. తనవద్ద ఎగుమతికి ఉద్దేశింపబడిన బియ్యం ఉన్నా, లేకపోయినా, ఆతను రిజిస్టర్డు డీలరు అయినా, కాకపోయినా కేవలం 35 రు. లు చెల్లించినంతమాత్రాన వ్యాగన్ పొందుటకు అర్హుడు దగుచున్నాడు. ఆంధ్రలో వ్యాగనుల సరఫరా తృప్తికరంగా లేదని, ఎరిగిన అనేక మంది ఇండెంట్లకు ఎగబడి వ్యాగనులు పొందుచున్నారు. వాటిని మిల్లర్లకు వందల కొలది రూపాయలకు విక్రయించి లాభిస్తున్నారు. మిల్లరు ఈ రకంగా కూడ వ్యయపడి ధరల పెరుగుదలకు కారకుడుగా నిందింపబడుచున్నాడు.

ఆహార ధాన్యాల కొరత ఉన్నదని గ్రహించినదనగా మిల్లర్లు తమ తమ బేధాలు లేకుండా అందరకు కావలసినవి. కనుక వాటిపై పన్నులు విధింపరాదు అనునది సర్వజన సమ్మతమైన మాట. దానిపే భారత రాజ్యాంగం కూడ 1956 వరకు నిర్దేశించి చెప్పినది. 1956 లో రాజ్యాంగం సవరింపబడినది. ప్రస్తుతం మన రాష్ట్రంలోను అలాగే మిగిలిన రాష్ట్రములలోను ఆహార ధాన్యాలపై చాల హెచ్చు పన్నులున్నవి. ఆంధ్రదేశంలో ప్రస్తుతం నూటికి నాల్గు రూపాయలు కొనుగోలు పన్ను యున్నది. దానిని ప్రభుత్వం హెచ్చు జేయ నిశ్చయించుకొన్నది. 1963 ఏప్రిల్ దనుక అంతరరాష్ట్రీయ అమ్మకం పన్ను ఆహార ధాన్యములపై కూడ నూటికి ఒక్క రూపాయి చొప్పున విధించి వసూలు చేయుటకు ప్రభుత్వము నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఆహార ధాన్యాలు కొనుగోలు చేసి అమ్మేవారు 2 లక్షల టన్నుల నిల్వలపై పన్నులు అమ్మేవారు 2 లక్షల టన్నుల నిల్వలపై పన్నులు ఉంటవి. అలాంటి అల్పులపై పన్నులు ఇవ్వడం రద్దు చేయడమేగాక, నేటికున్నవి. అమ్మేవారు 2 లక్షల టన్నుల రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు కొత్తగా వరకు నేకరించుటకు కూడా తగినవి. ఇలా హెచ్చింపటంలో జరిగినది. రైస్ మిల్ పరిశ్రమకు సంబంధించిన బియ్యములో హెచ్చు భాగము ఈ రాష్ట్రములోనే కేంద్ర ప్రభుత్వ గిడ్డంగులలో నిల్వ జేస్తున్నారు. ధరలు పెరుగుచున్నవని కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు చేయడం మినహా ఏమి చేస్తున్నట్లు? పక్కనున్న బెంగాల్, అస్సాము రాష్ట్రములలో బియ్యం కొరత ఏర్పడిందని ఆ ప్రభుత్వములు పదే పదే ప్రకటనలు చేస్తున్నవి. నిజంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు సక్రమమైనవే అగుచో ఆంధ్రలో సేకరిస్తున్న బియ్యములో ఒక ఇరవై వేల టన్నులను బెంగాల్‌కు, మరి ఒక ఇరవై వేల టన్నులను అస్సాముకు పంపరాదా? అలా పంపినచో అచటి పరిస్థితిలో చాలా మార్పు రాగలదు. అచట ధరలు లక్షశాస్త్రంటుగుంటే—ఇచట నిల్వలు పెంచితే ఏమి ప్రయోజనం. ఇచట గిడ్డంగులలో కొంత కాలం నిల్వవుంచి, తిరిగి వానిని విడుదల చేయడమంటే అదనపు వ్యయం కాదా? ఈ అదనపు ఖర్చులు ధరల పెరుగుదలకు దారి తీయవా? ఇచటి నిల్వలను కదల్చకుండా కొంతకాలం మించి ఉంచితే ఆ సరుకు పిందుకు పనికి రాకుండా పోతుంది. తరువాత బహిరంగ వేలంపాట ద్వారా పశుగ్రాసంగా అమ్మవలసి వస్తుంది. ఒకవేళ ప్రస్తుతం ఎచ్చటా బియ్యానికి కొరతలేదు. అందుచే మేము ఇచట నిల్వ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెప్తే కొంతవరకు అర్థం చేసుకొనగలము. కాని, నేటి పరిస్థితి అదికాదుగదా?

భారతదేశ ధాన్యాగారం (ఆంధ్రప్రదేశ్) లో కూడ ధరలు పెరుగుచున్నవి. దీని బాధ్యత వహింపవలసిన వారు కేంద్ర ప్రభుత్వమే. ఏమనగా ఈ సంవత్సరం ఆంధ్రలో అసలే పంటలు పోయినవి. దానికి తోడుగా కేంద్రం ఒక వైపున సేకరణ జరుపుచున్నది. ఇది చాలదని కాబోలు మహారాష్ట్ర ప్రభుత్వమువారికి ఆంధ్రలో ప్రైవేటు మార్కెట్టులో కొంత సరుకు కొనుగోలు చేసుకొనుటకు కేంద్రం అనుమతించినట్లుగా మహారాష్ట్ర సివిల్ సప్లయిల మంత్రి ప్రకటిస్తున్నారు. ఈ కారణముగా ఆంధ్రలో ధరలు పెరగగలవు. ఈ అనుమతికి ఆంధ్ర ప్రభుత్వం అనుమతించి ఉంటుందని భావించలేము. కనుక వెంటనే మహారాష్ట్రముకీయబడినట్లు చెప్పబడుచున్న అనుమతి విషయమై కేంద్ర ప్రభుత్వమునకు ఆంధ్ర ప్రభుత్వం తన అభ్యంతరమును నివేదించాలి.

కేంద్ర ప్రభుత్వం త్వరపడి, కంట్రోళ్ల జోలికి పోరాదు. కంట్రోళ్లు విధించిన పండదార, సిమెంటు గగన కుసుమాలైనాయి గదా? బియ్యం విషయంలో వేరుగా ఉండగలదని ఆశించ వీలులేదు. కంట్రోళ్ల తలపున మద్రాసు మంత్రి శ్రీ భక్తవత్సలం వ్యతిరేకించినందుకు సంతోషం. అలాగే మిగిలిన రాష్ట్ర ప్రభుత్వములు ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కూడ ప్రతిఘటించాలి.

శ్రీ కె. రోశయ్య

నగును. ఈ పెరుగుదల సమంజసమా? కాదా అనునది ప్రస్తుతం పరిశీలింప దగిన విషయం. ఆంధ్రదేశం భారతదేశ ధాన్యాగారంగా పేరు వడసినది. అలాంటి ధాన్యాగారపు స్థితి కూడా తారు మారుగానే తయారైనది. భారతదేశం హెచ్చు భాగంలో మన చెలుగు దేశంలో వలెనే, డిసెంబరు, జనవరి నెలల్లో కొత్తధాన్యం మార్కెట్టుకు వస్తుంది. కనుక సహజంగా ఆ రెండు నెలలు, లేదా ఫిబ్రవరి నెలలో కూడా సరుకు విరివిగా మార్కెట్‌కు విడుదల అగును కాన ధరలు కొంచెం తగ్గుగా ఉంటవి. క్రమంగా పెరుగుతవి. అది సహజం. జనవరి నెలలోవున్న ధరకే జులై మాసంలో కూడ సరుకును రైతు విడుదల చేయాలని భావించటం అసహజమైన విషయం. జనవరి నెలలో సరుకు చెమ్మతో ఉంటుంది. నడింపుగా ఉంటుంది. జూన్, జూలై మాసాలలో గలగల లాడుచూ రేలిగా ఉంటుంది. డిసెంబరు వచ్చేసరికి ఇంకా లేలిక యిస్తుంది. కనుక జనవరిలో ధరకంటే జూన్‌లో హెచ్చు వుండి తీరాలి—డిసెంబరులో ఇంకా కొంచెం హెచ్చు ఉండాలి.

రైస్ మిల్లర్స్ డిసెంబరు, జనవరి నెలల్లో వేల కొలది బస్తాల ధాన్యం కొనుగోళ్లు చేస్తుంటారు. ఆ ధాన్యమునే సంవత్సరం పొడవునా నిల్వవుంచి వర్కుజేసి, బియ్యము అమ్ముతూ ఉంటారు. బియ్యం ధరలు జనవరి, ఫిబ్రవరి మాసాలనుండి క్రమ క్రమంగా పెరుగుతవి. ఈ పెరుగుదల బహు సహజమైనట్టిది. మిల్లరు జనవరిలో కొన్న ధాన్యమును నిల్వవుంచి, అందు వచ్చు తరుగును భరింపవలసి ఉంటుంది. కొట్లలో నిల్వ జేయుదురు గనుక, కొట్టు అద్దె భరింపవలెను. సరుకు క్రయముకు ఎంత కాలం నిల్వ ఉంచునో అంత కాలమునకు వడ్డీ వేసుకొనవలయును. నిల్వలు వీ టన్నిటిని భరిస్తూ తన న్యాయమైన లాభమును తీసుకొని బియ్యం అమ్మవలసి ఉంటుంది. అన్నిటికంటే ప్రధానమైనది—ప్రభుత్వం రకరకాల పేర్లతో విధిస్తున్న పన్నులు. బియ్యం ధరలు నిర్ణయించుటలో మిల్లరు ఈ పన్నులను కూడ కలుపుకోవలయును గదా? వీటన్నిటిని ఒక ప్రణీణునిచేత లెక్క కట్టించినచో బియ్యం ధరల పెరుగుదల అకారణమనిపించదు. సకారణమని ఋజువైనచో పెరుగుదలకు కారణం ప్రభుత్వ విధానాలే అని చెప్పుటకు ఎవ్వరూ వెనుకంజ వేయ పని ఉండదు.

ధరలలో హెచ్చు తగ్గులు సంప్రాప్తించుటకు కారణము లనేకములు. వాటిలో హెచ్చు భాగమును ప్రభుత్వ

"కీలర్ అమాయకురాలు ఎంతమాత్రం కాదు"

నే నామెను ప్రభుచేయలేదని వార్డ్ వాదం: పోలీసులు తన కథనాన్ని మార్చినట్లు ఆరోపణ

లండన్, జులై 29: జూన్ 4 న పోలీసులు ఎదుట్లో జరిపినట్లు ప్రకటించబడిన గోష్ఠిలో "చాలాభాగం" "కేవలం కల్పనాకథ" అని డా. స్టీఫెన్ వార్డు శుక్రవారం నాటి విచారణలో తెలియజేశారు.

పోలీసు అధికారులు తమ మాటలను తప్పుగా అర్థం స్ఫురించేటట్లు వ్రాసి ఉన్నారని, షీర్డ్ జెయిలీ స్నాయస్థానం వద్ద జరుగుతున్న తన అయిదవరోజు విచారణలో 50 ఏళ్ళ ప్రాయంగల యీ దేహసంరక్షణ నిపుణుడు చెప్పారు.

మిస్-విక్ చార్లెట్ అనే వ్యభిచారిణి నృత్యశాలా యజమాని పెట్టిన పోస్టెండ్‌లో తన నివాసాన్ని తీసుకొనిపోవటమే మిస్ చార్లెట్ యిచ్చిన పాత్యంపై డా. వార్డ్ నేడు ప్రశ్నించబడ్డారు.

"ఈ పడుచు చెప్పింది నిజమే అయితే నేను దోషినే. అమెకెలాబద్ధంచెప్పుతున్నదనే నా వాదం. ఆమె అట్లా ఎందుకు బొంకుతున్నదో కనిపెట్టాలి" అని వార్డ్ జడ్జితో అన్నప్పుడు వ్యాయస్థానంలోని వాందరికి 'ఏద్యుదాహరణ' కొట్టినట్లనిపించింది.

భోజనాల అనంతరం తిరిగి విచారణ ప్రారంభమైనప్పుడు శ్రీ గ్రిఫిత్ జోన్స్ కాసు పరీక్షకు జబాబిమ్మా, వాకు డబ్బుండి గూడా అతిదరిద్రమైన దారిద్ర్యాన్ని అనుభవించినట్లు జూన్ 4న పోలీసులకు చెప్పి ఉన్నానటం అబద్ధమన్నారు.

భారతీయ డాక్టర్‌ను గురించిన ప్రశ్నలకు సమాధానంగా, మాంటిన్‌ర్లెన్ జవిన్‌ను రష్యన్ పిడ్డకుగాని కీలర్‌ను చార్లెన్‌పద్దకుగాని పంపి ఉండలేదని చెప్పారు.

1962 ఆఖరున వీరిలో ఎవరికీ బయటికి వెళ్లి డబ్బు తీసుకొని రమ్మని చెప్పి ఉండలేదన్నారు. 'విక్షిప్త దాదిద్యము'నే పదాన్ని ఉపయోగించలేదని చెప్పారు. మాండీ, రకరకాల పురుషులతోను డబ్బుకోసం తన గృహంపద్ద శృంగికనవర్యం సాగించిన సంగతి తనకు తెలియనట్లు పోలీసులకు చెప్పి ఉన్నానటం కూడా నిరాకరించారు వార్డ్ చెప్పారు.

వ్యాయమూర్తి మార్షల్ మరిదేనికోసంయీ పదుచులు పురుషులతో శృంగికనవర్యం సాగిస్తున్నారని నీ అభిప్రాయం? వాళ్ళు నీ పాటా ఏమీచేయకుండా యింట్లో ఉంటున్నారు. వాళ్ళు మరి ఏమిచేస్తున్నారని నువ్వు నిజంగా అనుకుంటున్నావు?

వార్డ్: రైన్ డేవిస్, ఆత్మహత్యకు ప్రయత్నించటానికిముందు ఒక వెల రోజులపాటు గృహంలో ఉంది. రాక్మన్‌తో విశ్వాయించబడిన పెండ్లి సంబంధంనుంచి ఆమె వచ్చింది. ఆమెకు డబ్బులేదం లేదు. మంచి దుస్తులు వేసుకొని చక్కగా మస్తాలై వచ్చింది. ఆమె మాలాంగా నేను బ్రతుకుతున్నానే ప్రసక్తే లేదు. ఏమైనా ఉంటే నామీదనే ఆమె ఆధారపడుతూ ఉండేది.

పునర్విచారణ

వార్డ్ వ్యాయవాది శ్రీ బర్జ్ పునర్విచారణ చేయా యీ విధంగా ప్రశ్నించారు. "అప్పుడే లండన్‌లో అడుగుపెట్టిన అమాయకురాలైన ఒక పల్లెటూరి పడుచును – క్రిస్టైన్ కీలర్ పీపు సంటాడుతుండేవాడని చెపుతున్నారు. ఈ విషయాన్ని నువ్వు కావాలని రంచిపెట్టాలనుకున్నావని నా అభిప్రాయం.

అయితే యీ విషయాన్ని తీసుకొనరాకుండా ఉండేందుకు వేరేమార్గం లేదు. విండ్సర్ అస్పత్రిలోద్ద ఆమె బలింతగా ఉన్న సంగతి నీకు తెలుసునా?

"తెలుసు" వార్డ్ జబాబిచ్చారు. "ఇది ప్రస్తుత దర్యాప్తుకు ముడుపుంగతి." అన్నారు.

శ్రీబర్జ్: 47 సంవత్సరాల వయస్సున్న నువ్వు, 16 ఏళ్ల ఒక అమాయకురాలును ప్రభుత్వ చేశావని న్యాయాధికారులు అనుకోవటం సమంజసమనే నీ అభిప్రాయమా?

"నే నామెను ప్రభుచేయలేదు. ఆమె అమాయకురాలు ఎ తమాత్రంకాదు"

భారతీయ డాక్టరు డా. సవుంద్రా పేరును మీరు చెప్పవద్దని మేనెలో కీలర్‌కు చెప్పి ఉన్నానని వార్డ్ అంగీకరించారు. తన ప్రభుత్వ యీ వ్యవహారంలోకి తీసుకురావటం నువ్వుద్దాను యిష్టం లేదని మెక్‌వాగ్ కు తెలిపి ఉన్నారన్నారు.

దేహసంరక్షణ వృత్తివల్ల దాదాపు నాలుగు పౌండ్లింగ్, చిత్రకళద్వారా దాదాపు 60 పౌండ్లింగు తనకు ఆదాయం వస్తుందని వార్డు, కోర్టుకు చెప్పారు. ఎంతో డబ్బు నీవద్ద ఉంటున్న సమయంలో డబ్బుకు కొంతమాత్రం యిబ్బంది ఉండేదికాదని నువ్వు తెలిపారు.

"పడుచులను సేకరించి పురుషులకు అప్పగించటంద్వారా అనీతి సంపాదనకేద నిప్పుకుంటున్నావనే వాదంలో నిజమేమైనా ఉందా" అని పునర్విచారణ సమయంలో ప్రశ్నించారు.

వార్డ్: శుద్ధ అబద్ధం.

శ్రీబర్జ్: ఒక స్త్రీ వ్యభిచారిణి అని నువ్వు తెలిసికూడా ఆమెకు ఇల్లు అద్దెకిచ్చావా? డబ్బుగడించటమే నువ్వు పురుషులు స్త్రీలమధ్య జరుగుతుందనుగదే. లేవ్వు....ఒక పెండ్లి మైన మనుతగానీ వీరీ ... అమ్ముకోవటం ... ఉద్దేశ్యంతో ... ఎక్కడ ...

వార్డు

తరువాత పురికొన్ని ప్రశ్నలు వార్డ్ యిచ్చిన సమాధానం వివ్వగా. "ఉద్రేకం గానీ, తదితర వికారాలుగాని ఆ పడుచుదగ్గరి చొరబడ్డ ప్రభు. ఆది ... తన్నుతో మైన పరిచయాలు మాత్రమే ప. అప్పుడాయె వేరేవిధంగా ప్రవర్తిస్తే అప్పుడుంది. ... స్త్రీ స్వభావానికి అనుగుణం లాయి."

వాయిస్ ఆఫ్ అమెరికా

నెహ్రూతో బాల్స్ చర్చ

న్యూఢిల్లీ, జులై 29: అమెరికా రేడియో వారి శ్రీ బర్జ్ నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలసి సుదీర్ఘ మంతనాలు జరిపారు. ఈ సందర్భంలో వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం వ్యవహారంగూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

బర్జ్ భారత విశేషాంగశాఖ కార్యదర్శి శ్రీ దేశాయిగారిని కలుసుకున్నారు.

దేశంలో నా నా నివాసాలకు దారితీసిన ఈ ఒప్పందం భవిష్యత్తుమీద ఇరువురు ఉభయ దేశాల అధికారుల మధ్య చర్చలు జరుగుతూ వున్నాయి.

భారత ప్రభుత్వ బుకుణాలు కోరినదానికన్నా ఎక్కువే లభ్యం

బొంబాయి, జులై 29: క్రితం వారం భారత ప్రభుత్వం సేకరి చదరచిటట్లు ప్రకటించిన రెండు బుణాలద్వారా సుమారు 226 కోట్లు 17 లక్షలు లభించిందని, రిజర్వు బ్యాంకు నేడు వెల్లడించింది.

భారత ప్రభుత్వం కోసం రెండు బుణాలు మొత్తం 225 కోట్లు, 1969 కి తిరిగి చెల్లించే 4% బుణానికి 117 కోట్లు 1973 కి తిరిగి చెల్లించే 4½% బుణానికి 109 కోట్లు లభించింది.

కాశ్మీర్‌లోని ఫాల్గామ్‌లో కిందటి వారం భారీవర్షాలవల్ల వెల్లువవచ్చి ఆలోయలోని కొన్ని భవనాలను, రోడ్లను సర్వనాశనం చేసింది. వెంటనే భారత సైనికులు వెళ్ళి, ఆ ప్రాంతాలను సరిచేసి, మామూలుగా రాకపోకలు సాగేటట్టు చేశారు.

కైరో-టోక్యోమార్గంలో విమానయానాలు రద్దు

అరబ్ విమానసంస్థ నిర్ణయం

ఇప్పటికి ఐదుశవాలు లభ్యం: ప్రమాదంపై భారత ప్రభుత్వ విచారణ

కైరో, జులై 29: ఒక్క సంవత్సరంలో రెండవ సారిగా నిన్న రాత్రి మళ్ళీ ఒక కామెట్ విమానం కూలిపోయిన దరిమిలా కైరో-టోక్యోమార్గంలో తన విమానాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్ణయించుకున్నదని పశ్చిమాసియా వార్తాసంస్థ తెలియజేసింది.

ఆ సంస్థ డైరెక్టర్ల మండలి అధ్యక్షుడు శ్రీ హసన్ మహమ్మద్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. తమ సిబ్బందిని కైరోకు తిరిగి రావలసిందని కోరినట్లుగాకూడా ఆయన తెల్పారు.

గత సంవత్సరం జులై 19 వ తేదీన యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన వేరొక కామెట్ విమానం తుపానులో చిక్కుకుని బాంగ్‌కాక్ సమీపాన అరణ్యంలో కూలిపోయింది.

ఐదుశవాలు దొరికిన వైనం

బొంబాయి, జులై 29: బాంకాక్‌నుండి విమానాశ్రయానికి వాయువ్యంగా పది మైళ్ళదూరాన యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ కామెట్ విమానం నిన్న తెల్లవారుజామున కూలిపోయిన సముద్ర ప్రాంతంలో నేటిఉదయం గంటలకు ఐదు శవాలు కనిపించాయి.

విమానాశ్రయం అధికారులు ఈ సమాచారం అందజేస్తూ, విమానశిథిలాలను వెతుకుతున్న భారత నౌకాదళం నౌకలను అక్కడకు వెళ్లి శవాలను తీసుకురావలసిందిగా కోరినట్లు కూడా తెల్పారు.

విమాన శిథిలాలకోసం కొనసాగిస్తున్న అన్వేషణను నిన్నటి సాయంత్రం హఠాత్తుగా విరమించారు. నేటిఉదయం ఆ అన్వేషణ తిరిగి ప్రారంభమైంది.

ప్రమాదంపాలైన విమానంలో సిబ్బందితో సహా మొత్తం 62 మంది ఉన్నారు.

అన్వేషణలో పాల్గొంటున్న భారత నౌకాబలగాలు "కావేరి", "తీర్", నిన్నటిరాత్రి సుమారు 10 గంటలకు తమ అన్వేషణ విరమించి స్థావరానికి తిరిగి వచ్చాయి. భారత వైమానికబలానికి చెందిన ఒకవిమానం, మరి కొన్ని పౌరవిమానాలు కూడా అన్వేషణ సాగించాయి. సముద్రం సంక్షుభితంగా ఉంది.

ప్రమాదం నుంచి తప్పించుకుని బయట పడినవారంటూ ఉండకపోవచ్చునని నౌకాబలం ఉన్నతాధికారి ఒకరు అన్నారు.

విమానం కూలిపోయిన ప్రాంతంలో అన్వేషణ జరుపుతున్న నౌకలకు విమాన శిథిలాలు ప్రమాదంపాలైన వారి శరీరభాగాలు వీటిలో తేలుతూ కనిపించినట్లు ఈ సాయంత్రం సమాచారం అందింది.

శవాలుగాని, విమానశిథిలాలుగాని ఒడ్డుకు కొట్టుకు రావచ్చునన్నభావంతో పోలీసు అధికారులు జుహూనుంచి మనోరీవరకూ సుమారు ఐదుమైళ్ళ సాడువున గస్తీ ఏర్పాట్లు చేశారు.

"మాన్" ద్వీపంలోఉన్న ఔస్తవారు అక్కడకువచ్చిన విలేకరులతో మాట్లాడుతూ అర్ధరాత్రివేళ తమకు బ్రహ్మాండమైన శబ్దం వినిపించిందనీ, వెంటనే గుడిసెలలోంచి బయటకువచ్చిచూస్తే మెరుపులాంటి వస్తువేదో సముద్రంలో పడుతున్నట్లు కనిపించిందనీ చెప్పారు.

ఆకాశం కారుమేఘాలతో కమ్ముకుపోయి నందువల్ల, కుండపోతగా వర్షం పడుతున్నందువల్ల ఈ వేళ పగటిపూట అన్వేషణలో పాల్గొన్న పడవలకు ఇబ్బంది కలిగింది.

ఐ. ఎస్. ఎస్. "తీర్", ఐ. ఎస్. ఎస్. "కావేరి" విమానం కూలినప్రాంతంలో సుమారు 10 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో అన్వేషణ జరుపాయని ఐ. ఎస్. ఎస్. తీర్‌లో వెళ్లిన పి. టి. ఐ. విలేఖరి తెల్పుతున్నారు. జలాంతర్గాములను కనుగొనడానికి మహాయుద్ధనౌకలు రెండిటిలోనూ ఉన్నాయి. కూలిపోయిన విమానం శిథిలాలను వెతకటంలో ఇవి ఉపయోగపడుతాయి. కమాండర్ జె. డి. కూపర్ ఆధ్వర్యాన ఈ అన్వేషణ కొనసాగింది. నౌకాబలానికి చెందిన పెక్కుమంది కాడెట్లు అధికారులుకూడా ఇందులో పాల్గొన్నారు. నౌకాబలం గస్తీపడవ పాత్రికి, మహారాష్ట్ర ప్రభుత్వం పడవ "వర్ష"కూడా అన్వేషణ జరిపాయి.

భారత వైమానికబలానికి చెందిన లిబరేటర్ విమానం, బాంబాయి ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన పైపర్‌కబ్ విమానం, కన్నుపాడుకున్నా కనిపించని కుంభవర్షంలో, వదే వదే బాగా క్రిందగా ఎగిరి అన్వేషణ కొనసాగించాయి.

ప్రమాదం పాలైన వారి వివరాలు

ప్రమాదంపాలైన విమానంలో మొత్తం 63 మంది జనం ఉన్నారని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సంస్థ కార్యాలయం అర్ధరాత్రి అనంతరం ప్రకటించింది.

విమానంలో 60 మందిమాత్రమేఉన్నట్లు మొదట అందిన వార్తలు తెల్పుతున్నాయి.

ఇక్కడ ఉన్న యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ సంస్థకు బాంగ్‌కాక్‌నుంచి అందిన సమాచారాన్నిబట్టి, ఆ విమానంలో 23 మంది సానికులు—14 మంది ఎస్. ఎస్. కాసియస్‌కు, తొమ్మండుగురు ఎస్. ఎస్. అగ్నాకు చెందినవారు–23 మంది ఫిలిపినోబాంధవులు, మనీలాలోని యు. ఎ. ఎ. సేల్సు మేనేజరు ఉన్నట్లు తెలిసింది.

ఎయిర్‌లైన్స్ కార్యాలయం కొంతమంది ప్రయాణీకులపేర్లు ప్రకటించింది. అవి: శ్రీ టి, కొబటా, కుమారి కె. ఇకేగామి, శ్రీ దేవర్, శ్రీ ఫెర్నాన్ డెజ్ (మనీలాలో యు. ఎ. ఎ. సేల్సు మేనేజరు), శ్రీ హుసాన్ చిన్‌సింగ్, శ్రీ లీటెర్ హ్వా, శ్రీ సదిద్దీన్ ఇజ్జే, కెప్టెన్ అదేల్ తోఫీక్.

విమాన సిబ్బందిపేర్లు: ఫ్లైట్ కెప్టెన్ మహమ్మద్ ఎల్ షీరా, ఫ్లయిట్ ఆఫీసర్ ఇబ్రహీమ్ నబిల్‌రుస్తుం, రేడియో ఆఫీసర్ అనస్‌హసన్, ఫ్లయిట్ ఇంజనీర్ మహమ్మద్ మెగూబ్, ఎయిర్ హోస్టెస్ అయిషా ఇబ్రహీమ్ నయ్య, ఎయిర్ హోస్టెస్ గెరాన్ అబ్బుల్లా, స్టీవర్డ్ హాబీబ్ దౌతి, స్టీవర్డ్ ఇబ్రహీమ్ కల్‌కుస్సీదీన్.

ప్రమాదాన్నిగూర్చి విచారణ

నిన్న తెల్లవారు జామున శాంతాక్రుజ్ విమానాశ్రయానికి సుమారు 10 మైళ్ళు వాయవ్యంగా మాన్ ద్వీపానికి అవల యునైటెడ్ అరబ్ ఎయిర్‌లైన్స్ కామెట్ విమానం సముద్రంలో ఎందుకు కూలిపోయిందో విచారణ జరిపించాలని భారత ప్రభుత్వ పౌరవిమానశాఖ నిశ్చయించినట్లు ఈవేళ అధికారరీత్యా తెలిసింది.

ప్రమాదం జరిగినచోటకువచ్చి విచారణ జరిపేందుకు భారత ప్రభుత్వ పౌరవిమానశాఖ ఎయిర్ సేఫ్టీ డైరెక్టరు శ్రీ వై. బి. మాల్హోత్రా ఈసాయంత్రం న్యూఢిల్లీనుంచి బొంబాయి వస్తారు.

వ్యవసాయోత్పత్తికి విశ్వవిద్యాలయస్థాయిలో కృషి

బిలుపై జాయింటు సెలెక్టుకమిటీ సిఫార్సులు

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, జులై 29: ఉద్యానవనం పెంపకం, అటవీ సంపదకూడా "వ్యవసాయం"పదనిర్వచనక్రిందకు వచ్చేరీతిగా తగు మార్పులు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ బిల్లు జాయింటు సెలెక్ట్ కమిటీ సిఫారసు చేసింది.

నేడు శాసన సభ వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి తీర్మానం అనుసరించి సెలెక్టు కమిటీ నివేదికను ప్రాంతంలో కమిటీకి వంపారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అధ్యక్షస్థానం వహించారు.

జాయింటు కమిటీవారు బిల్లులో కొద్ది మార్పులు చేశారు. నాల్గవ క్లాజులో "వ్యవసాయోత్పత్తి" అనే పదం చేర్చారు. కళాశాల లక్ష్యం కూడా వ్యవసాయోత్పత్తి అయిఉండాలనే సంకల్పంతో ఈ మార్పు గావించారు. రాష్ట్రంలో ముఖ్యంగా పల్లె ప్రాంత ప్రజలకు వ్యవసాయ విద్య గరపడం, వ్యవసాయ రంగంలోను, వ్యవసాయోత్పత్తిలోను పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు కొనసాగించడం విశ్వవిద్యాలలో లక్ష్యమని ఈ మార్పువల్ల విశదమవుతుంది

విశ్వ విద్యాలయ ప్రయోజనాలకు భిన్నంగా వ్యవహరిస్తే, ఉపాధ్యక్షుని అధ్యక్షుడు (ఛాన్సెలర్) తొలగించేందుకు 11 వ క్లాజులో ఒక నిబంధనను జాయింటు సెలెక్ట్ కమిటీ సిఫారసు చేసింది.

విశ్వవిద్యాలయానికి సంబంధించిన వ్యవసాయ పరిశోధనకేంద్రాలను శాశ్వతంగా గాని, తాత్కాలికంగాగాని ప్రభుత్వం అనుమతిపై మూసివేసేందుకు మరొక నిబంధనను కూడా చేర్చారు.

గ్రామీణప్రాంతాలలో ప్రస్తుతం పట్టా భూమిలో ఇబ్బందులుంటే రెండింటికీ కలిపి పన్ను విధిస్తున్నారని, ఈ బిల్లు ఆమోదిస్తే అట్టి భూములపై మూడవపన్ను పడుతుందని కనుక అది అనవసరమని, పేద ప్రజలకు హానికరమని శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ వల్లు సుబ్బారెడ్డి సూచించారు.

ప్రతిక్షేపం తరువాత చర్చను ముగిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక్క గ్రామీణ ప్రాంతాలపై పనే పన్నుల భారం పడుతోందని, పట్టణవాసులను స్వేచ్ఛగా వదలివేశారని, పొరపాటు అభిప్రాయం పునర్పరిశీలనతోసాగిస్తారని విశాఖపట్టణం లాంటి ఓడరేవులలో ... లాభాలు గడించేవారిపై ఎక్కువగా పన్నులు విధించినా భరవాలేదని, కాని పేదశ్రమజీవులపై భారం పుంచడం దారుణమనినూచించారు.

ఖజానా నిండాలంటే అందుకు మార్గాలు సూచించేందుకు ఒక సంఘాన్ని నియమిస్తే ప్రతిపక్షం పూర్తిగా సహకరిస్తుందని హామీ నిచ్చారు. ఎంటీ 49 ప్రకారం రెండు వేర్వేరుశీర్షికలక్రింద రెండురకాల పన్నులు విధించ వీలులేదని చెప్పారు. పేదలకు, ధనికులకు ఒకే రేటున పన్నువిధించడాన్నికూడా నిరసించారు. తాము విశాఖ పురపాలక అధ్యక్షులుగా వుండినపుడు నగర పరిసరాలలోని పరిశ్రమలను కూడా పురపాలక అధికార ప్రాంతంలోకి తెద్దామని ప్రయత్నించగా ప్రభుత్వం నిరాకరించిన విషయం గుర్తుకుతెచ్చారు. 1956 నుంచి కూడా గ్రామకంఠాలు పన్నునుంచి మినహాయించబడినవన్నారు. విశాఖలో పన్ను రేటు 33 1/3 శాతం కలదని, ప్రస్తుతబిల్లు అదనపుభారాన్ని మోపగలదని స్పష్టంచేశారు.

భూమిశిస్తుచట్టంపై హైకోర్టులోరిట్ దరఖాస్తు

న్యాయమూర్తి అనుమతి: దరఖాస్తుదార్లకు భూమిపై వసూళ్లు నిల్పుదల

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాదు, జులై 28: 1962 ఆంధ్రప్రదేశ్ భూమి శిస్తు (అదనపు మదింపు) చట్టం చల్లనేరదంటూ చిత్తూరు జిల్లాలోని తెంబేడు వాస్తవ్యులు శ్రీ కె. వెంకటు సుబ్బయ్య, మరో నలుగురు పెట్టుకున్న రిట్ పిటీషన్‌ను న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణనాయర్ దళులు వరచుకున్నారు.

దరఖాస్తుదారులు తమ భూములు రద్దు చేయబడిన జమీలలో ఉన్నాయని, 6 లేక 7 ఏళ్ళ క్రితం ఆ భూములను పరిశీలన చేసి, నేల సారాన్నిబట్టి భూమి శిస్తును నిర్ణయించారని తెల్పారు. కొత్త చట్టాన్ని అనుసరించి నేలసారం, రైతుకు పన్ను ఇచ్చుకోగల శక్తి ఉన్నదీ లేనిదీ, వీటిపైగాక, వారి కున్న నీటి పారుదల ఆధారాన్నిబట్టి అదనపు పన్ను వేస్తున్నారు. ఇది రాష్ట్రంలో భూమి శిస్తును నిర్ణయించే ... దని దరఖాస్తుదార్లు ఆలోచించారు.

వారి మాగాణి భూములపై అదనపు మదింపు శిస్తు సమాళ్ళను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని న్యాయమూర్తి ఉత్తర్వు నిచ్చారు.

ఫిర్యాది తరఫున న్యాయవాది శ్రీ పి. ఏ. చౌదరి వాదించారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జులై 29: గవర్నరు శ్రీమతి రాజకుమారి శ్రీ నాగేశ్ ప్రధానమంత్రికి బేగంపేట విమానాశ్రయంలో వీడ్కోలు చెప్పారు.

గవర్నరు నిజామాబాద్‌కు ... తిరిగి ... తిరిగివచ్చారు.

వ్యవసాయేతర భూములపై పన్నువల్ల 1 కోటి రాబడి

శాసనసభలో చర్చకు రెవిన్యూమంత్రి జవాబు: బిల్లుకు ఆమోదం

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాద్, జులై 29: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేటిసాయంత్రం వ్యవసాయేతర భూముల పన్ను మదింపు బిల్లును, సెలెక్టుకమిటీ సిఫార్సుచేసిన రీతిని ఆమోదించారు.

రెవిన్యూమంత్రి శ్రీ మాదాల రామచంద్రారెడ్డి నిన్న ఈ బిల్లును ప్రతిపాదించారు.

శాసనసభ మరల మధ్యాహ్నం సమావేశమైనప్పుడు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తెన్నేటి విశ్వనాథం గారలతోసహా పలువురు సభ్యులు వాదించారు. షెడ్యూలుపై మరికొంత పరిశీలన జరగేలాగ పరిశీలకసంఘం ఎలా పనిచేసింది తదితరవలసిందని సభాపతి స్థానంలో ఉన్న ఉపసభాపతి శ్రీ వాసుదేవ్ నాయక్‌కు ఈ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

కొంతవర్గం జరిగినమీదట, పరిశీలక సంఘం పనిచేసిన తీరుతెన్నులను తిలకించి; ప్రయుతులు పిల్లలమర్రి, తెన్నేటి నాథం లేవదీసిన అధిక్షేపణలపై తీర్పుచెప్పేందుకు ఉపసభాపతి సభను సాయంత్రం 4 గంటలవరకూ వాయిదా వేశారు.

అంతకుముందు సభవారు పరిశీలక సంఘం సమర్పించిన రూపాలలో కొన్నిపై చర్చ జరిపిన సందర్భంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు బిల్లులోఉన్న అంశాలను విమర్శించారు. ఈ బిల్లువల్ల ధనవంతులను విడిచిపెట్టటం, పేదవారికి పన్నుల భారం అధికం చేయటం జరుగుతుందన్నారు. దీనివల్ల రెండు తదుల పన్ను విధించినట్లు అవుతుందని కొందరు సభ్యులు పేర్కొన్నారు.

శ్రీరామచంద్రరావు దేవాపాండే(స్వతంత్ర) ఉర్దూలో మాట్లాడుతూ బిల్లును నిశితంగా విమర్శించారు. ఇదివరకే స్థానికసంస్థలు పన్నులు విధిస్తున్న వసతిగృహాలమీద మళ్ళీ పన్ను విధించేందుకు అవకాశం కల్పిస్తూ బిల్లులోఉన్న నిబంధనను ఆయన ప్రత్యేకించి విమర్శించారు.

శ్రీ పి.పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (ఇండిపెండెంట్) ప్రసంగిస్తూ ఈ బిల్లు పరిశీలకసంఘం పనితీరు పై ఎదనీ, ఇది చేయవలసి, దనికాను ఒకేవిధంగా చూస్తాంటనీ అన్నారు. 25 వేలకు లోబడిన జనాభాగల గ్రామాలను ఈబిల్లునుంచి మినహాయించాలని దించారు. అన్నార్తి ఆదాయాలపై పన్ను విధించాలని ప్రభుత్వం నిశ్చయించటం జరిగినందాకా ఆరేండు ధరలకు మర్యాదుండే తోసారు ప్రభుత్వఖాతాలో జమకట్టించాలని ఆయన సూచించారు.

శ్రీ లుకలాపు ఛట్టిబాబు (కాంగ్రెసు) మాట్లాడుతూ, పట్టణప్రాంతాలలోనివి భూములపై పన్ను విధించటంకోసం తలపెట్టబడింది కాబట్టి ఈ బిల్లును ప్రతిక్షసభ్యులు విమర్శించటం తమకు ఆశ్చర్యకరంగా ఉందన్నారు. గ్రామసీమలలో ప్రతి సెంటు భూమిమీద పన్ను విధిస్తున్నారనీ, అలాంటప్పుడు పట్టణప్రాంతాలకు మినహాయింపు ఇవ్వటం అర్థరహితమనీ తెల్పారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 15 ఏళ్లలోనూ వివిధరంగాలలో సంస్కరణలు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం పెక్కు శాసనాలు తెచ్చిందనీ, కేవలం వ్యవసాయ ఆదాయాలపే కాక, అన్నిరకాల ఆస్తులకు గరిష్ఠ పరిమితులు నిర్ణయించాలనీ సూచించారు.

చర్చకు సమాధానంగా రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఈ బిల్లువలన రాష్ట్రానికి కోటిరూపాయలు ఆదాయం లభిస్తుందని చెప్పారు.

"పన్నుల విచారణసంఘం సిఫార్సులు పనుసరించి ఈ బిల్లును ప్రతిపాదించామనట్టణ ప్రాంతాలు, పల్లెప్రాంతాలకు సంబంధించిన వివాదములకే వెళ్ళదలచలేదు. ఈ వివాదము నుంచిదికాదు. పట్టణమైనా, పల్లెటయినా భరించగలవారి పైనవే పన్ను వేయాలనేది ప్రభుత్వ సంకల్పము. వ్యాయమూర్తులను బట్టి నివాసప్రాంతాలు, పారిశ్రామిక ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలుగా విభజన జరిగింది. ఈ బిల్లుద్వారా ప్రస్తుతము రాష్ట్రంలో ఆమల్లోవున్న రెండు విధానాల సమన్వయం జరుగనున్నదిగాన రెండుపాటు పన్ను విధింపు వుండదు. తెలంగాణాలో 'ధరా ఖాస్' ఆంధ్రలో 'భూమిపన్ను' వుంది. సెలెక్టు కమిటీ నివాస స్థలాలకు 15 వేల జనాభా వరకు మినహాయింపు ఇచ్చింది" అని మంత్రి చెప్పారు.

రాష్ట్రంలోని 27 గ్రామాలలో 100 గ్రామాలకు మాత్రం ఈ బిల్లు వర్తిస్తుందని రెవిన్యూమంత్రి తెలియజేశారు.

మంత్రి సమాధానము అయిన తరువాత సభవారు బిల్లుకువచ్చిన మూడు సవరణలను నిరాకరించారు.

క్లాజువారీచర్చలో శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, సెలెక్టు కమిటీలో శ్రీ సీతయ్యగున్న సవరణగూర్చి పాయింట్ ఆఫ్ ఆర్డరు తెచ్చారు. అనుబంధము పరిశీలనకు వచ్చినప్పుడు ఈ విషయం ఆలోచించవచ్చని ఉప సభాపతి అన్నారు.

శ్రీ వానిలాల2వ క్లాజుకు తెచ్చిన సవరణకు అనుకూలంగా 47, వ్యతిరేకంగా 65 ఓట్లు వచ్చి వీగిపోయింది. గుడిసెలు, చిన్న ఇళ్ళను మినహాయించాలని శ్రీ డి. సీతారామయ్య తెచ్చిన సవరణ 47–67 ఓట్లతో వీగిపోయింది.

రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకంటె పెద్ద అధికారి పన్నువిధింపు అధికారిగా వుండాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం తెచ్చిన సవరణ 47 అనుకూలంగా 63 ఓట్లు వ్యతిరేకముగావచ్చి వీగిపోయింది. పన్నును మార్చే అధికారం కలెక్టరుకు వుండాలనే సవరణ 49–64 ఓట్లతో తిరస్కరించబడింది.

అనుబంధమునకు 14 సవరణలు వచ్చాయి.

రాష్ట్రపతి నిలయం

హైదరాబాద్, జులై 29: రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నిజామాబాద్ వెళ్లి తిరిగివచ్చారు.

హైదరాబాదువార్తలు

స్వాతంత్ర్య వీరుల పరిచయ గ్రంథం

ఆగస్టు 31 తో నమోదాల సేకరణ సమాప్తి

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, జులై 29: స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వాసుల పరిచయ పుస్తకాన్ని తయారు చేయటానికి వివరాలు సేకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన గడువు ఆగస్టు 31 1963 తో తీరిపోతుంది.

ఈ విషయాన్ని పరిశోధనాధికారి, శ్రీ కృష్ణమాచార్య ప్రకటించారు. ఆగస్టు 15 1947 వరకు ఆంధ్రప్రదేశ్‌లో కాని భారతదేశంలోని ఏ ప్రాంతంలో కాని రాజకీయోద్యమాలు, పోరాటాలు, విద్యాలంగాలో ప్రజా క్షేత్రాన్నాలు పాల్గొనేవారు ప్రస్తుతంఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్నవారు తమ జీవిత విశేషాలను రిసెర్చి ఆఫీసరు, 3-4-260 కవి గూడా, హైదరాబాదుకు పంపగలరు. ప్రతికి ముగ్గురివారు లేదా కేంద్రీకృతులైన వారు కాని అటువంటి స్వేచ్ఛాసేవకులు, వ్యక్తుల జీవిత విశేషాలను కూడా వారు పంపవచ్చును. తెలంగాణా ప్రాంతంలోని స్వాతంత్ర్య పోరాటాల విషయంలో పోరాట చర్య జరిగేంతవరకు 1938 1942 1947 ఉద్యమాలలో పాత్ర తీసుకున్నవారు కూడా తమ జీవిత విశేషాలను వ్రాసి పంపవచ్చును. కిరిస్టేలైన వారి ఎమయినో వారి కొడుకులు, మనవలు కుమార్తెలు, లేక సమీప బంధువులు వారి చీవితానికి సంబంధించిన వివరాలను తెలియ జేయవచ్చును. ఆ వివరాలను ఆగస్టు 31,1963 లోగా పంపాలి.

తులారాం ఆలేరు ప్రాజెక్టులు

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాదు, జులై 29: తులారాం, ఆలేరు చిన్నతరహా ప్రాజెక్టులను నిర్మించాలని కోరుతూ భారత జాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెసు మహబూబాబాదు తాలూక

కవులుదార్లకు రక్షణ 1965 దాకా పొడిగింపు

చర్చ లేకుండానే సవరణ బిల్లుకు శాసనసభ ఆమోద ముద్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 29. రైతులు, కవులుదార్ల రక్షణ చట్టాన్ని 1965 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం తెచ్చిన సవరణబిల్లును వేటిసాయంత్రము చర్చ లేకుండానే రాష్ట్ర శాసనసభ ఆమోదించింది.

సభాపతి శ్రీ మర్రిచెన్నారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ చట్టాన్ని 1969 వరకు పొడిగించాలని సూచించారు. భూగరిష్ఠ పరిమితిచట్టం సరిగా అమలుకావడం లేదని విమర్శించారు.

దీనికి రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ యీ చట్టం షెడ్యూలు ప్రకారం అమలు జరుగుతోందని, దీనికి సంబంధించిన రిపోర్టులను తెప్పిస్తున్నామని చెప్పారు.

305 ఎస్టేట్లలోను కొన్ని వోటిపై కానందువల్ల అన్నిటినీ స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం జరిగిందన్నారు.

సవరణబిల్లు రెండవక్లాసుకు శ్రీ వావిలాల ప్రతిపాదించ దలచిన సవరణను ఆయన ప్రతిపాదించలేదు. అనంతరం బిల్లు ఆమోదించబడింది.

తర్వాత శాసనసభ ఆమ్మకంపన్ను సవరణ బిల్లును ఎత్తుకుంది.

రాజ్యాంగం సవరణ బిల్లులు: పరిషత్తు ఆమోదం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 29: రాజ్యాంగ సవరణ బిల్లులను నేడు శాసనపరిషత్తుగూడా ఆమోదించింది.

చీరాలలో ఇంజనీరింగు కళాశాల మంత్రి సమాధానం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు జులై 29: గుంటూరు జిల్లా చీరాలలో ఇంజనీరింగు కాలేజి స్థాపనకు గాను ఏర్పడ్డ అడ్-హాక్ సంఘం ఆ కాలేజి స్థాపన నిమిత్తం 5 లక్షల రూపాయలు ఇస్తానన్నదని, అయితే మూడవ ప్రణాళికలో చీరాలలో ఇంజనీరింగు కాలేజీపెట్టేందుకు వీర్వాట్లులేదని ఆ సంఘం వారికి తెలియజేశబడిందని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గుంటూరులో మురుగు నీటితో సాగుకుక్షేత్రం

గుంటూరు పట్టణంలో మురుగునీటితో సాగు చేయటానికి ఏర్పాటు చేయబడుతున్న క్షేత్రం పట్టణం హద్దుల్లోగాక హద్దులకు అవలనే ఏర్పాటు చేయబడుతున్నదని పురపాలన వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, శ్రీనాగయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ పథకాన్ని అమలు జరపడానికి రాతిగొట్టాలు కావాలని, వాటికి అర్డరు ఇచ్చామని అది సరఫరా అవుతున్నాయని గూడా ఆయన తెలియజేశారు. ఈ పనులు చెయ్యడానికి, వాటిని కలపడానికి టెండర్లు ఆహ్వానించబడినట్లు పేర్కొన్నారు.

200 మంది రిక్షావాళ్ళకు లైసెన్సులు

1962-63 లో గుంటూరులో కొత్తగా మరో 200 మంది రిక్షావాళ్లకు లైసెన్సును ఇవ్వబడినట్లు శ్రీ నాగయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున ఆర్థికమంత్రి సమాధానం ఇచ్చారు. ఈ లైసెన్సులకు దరఖాస్తులు పెట్టుకున్న వాళ్లందరు, వీదతనం వృత్తికి కారణంగా పేర్కొన్నారు.

పరిషత్తులో ప్రశ్నోత్తరాలు

శాసన పరిషత్తులో ముస్లిం వాక్ఫ్‌లను గురించి శ్రీ పి. శ్రీ రామమూర్తి వేసిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వాక్ఫ్‌ల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ వాటన గురించిన పరిశీలనం ఇంకా పూర్తికాలేదని తెలియజేశారు. ఆంధ్రప్రాంతంలో ఈ పరిశీలనం పూర్తిఅయిందని, తెలంగాణాలో ఇంకా అవని మిగిలివున్నందున ఒక వాక్ఫ్‌ల కమిషనర్‌ను ఈ పనికోసం ప్రభుత్వం నియమించేదని గూడా ఆయన ఈ సందర్భంలో తెలియజేశారు.

సారాహార కార్యక్రమం

సమీకరణ కేంద్రపు ప్రాంతాలలో సారాహార కార్యక్రమాల విస్తరణనుగూర్చి శ్రీ వి. పి. రామచారి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రణాళికల మంత్రి డా॥ చెన్నారెడ్డి తరపున కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇట్లా సమాధానం చెప్పారు:"

"జిల్లాకు ఒక బ్లాకు చొప్పున 20 బ్లాకులలో ఈ కార్యక్రమం అమలు జరుగుతోంది. గ్రామము, పాఠశాల, గృహము, ప్రాథమికపు గుడ్లు, చేపలు, పళ్ళు, కూరగాయలు ఉత్పత్తిని పెంచడం ఈ కార్యక్రమంలో ఒక అంశం. వట్టా ఉత్పత్తిచేయబడిన సారాహార పదార్థాలను గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు సమకూర్చబడుతున్నాయి. మహిళా సంఘాలుగాని, ఇతర సేవా సంఘాలుగాని ఈ పని చేస్తున్నాయి. పాఠశాలల్లో సారాహారాన్నిగూర్చి విద్య కరపబడుతున్నది. ఈ పనులను నిర్వహించగలందులకు తగినవారికి శిక్షణ ఇవ్వబడుతున్నది.

నూనెమిల్లు ఉద్యోగులపై దారిదోపిడి

రివాల్వరుచూపి 15 వేలతో దొంగల పరారీ

కలకత్తా, జులై 29: బంకూరాలోని ఒక నూనె మిల్లుకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ఖాతాదార్లనుండి డబ్బు వసూలుచేసి వాపురా ప్యాసెంజర్ బండిలో మొన్నరాత్రి మిల్లుకు తిరిగివెడుతుండగా, అరడజనుమంది దోపిడీదార్లు రివాల్వరు చూపి వాళ్లను బెదిరించి 15 వేలు కాజేసి పరారీఅయినారు. ప్యాసెంజర్‌బండి ఇందిపిల్సా స్టేషన్సమీప ఉండగా దోపిడీదార్లు రైలు పెట్టెలోకి ఎక్కగానే రివాల్వర్లు ప్రేల్చి రైలును ఆర్పేశారట. తరువాత, ఆ ఉద్యోగులవద్ద ఉన్న నూట్ కేసును లాక్కొని అరిసేకార్యిచేస్తామని హెచ్చరించి, అలారం గొలుసులాగి పారిపోగా రైలు రైల్వే పోలీసులుచెప్పారు.



కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ఎనిమిదిమంది అమెరికా విద్యార్థులు భారతజీవితంతో పరిచయం చేసుకొనడానికిగాను పర్యటనచేస్తూ ఈ మధ్యను హైదరాబాదు వచ్చారు. ఎన్. బి. సైన్సు కళాశాల విద్యార్థులతో ప్రసంగించారు.

అంతర్జాతీయ సహజీవన ప్రయోగం

మద్రాసులో అమెరికన్ విద్యార్థుల అనుభవాలు

మద్రాసు, జులై 27: పదకొండు మంది అమెరికన్ విద్యార్థులు భారతదేశంలో కుటుంబజీవితాన్ని క్షుణ్ణంగా అధ్యయనంకొంటున్నారు. వీరు ప్రస్తుతం మద్రాసులో పదకొండు కుటుంబాలతో కలిసి ఉంటున్నారు.

ప్రపంచమంతటా ఇదేవిధంగా ఇప్పుడు 1500 మంది అమెరికన్ యువకులు,1500 మంది వివిధదేశాల యువకులు అమెరికాలోను ఉండే ఆయా దేశాల కుటుంబజీవితాలను గ్రహిస్తున్నారు ఈ కార్యక్రమానికి "అంతర్జాతీయ సహజీవన ప్రయోగం" (ఎక్స్‌పెరిమెంట్ ఇన్ ఇంటర్నేషనల్ లివింగ్) అనిపేరు. దీని లక్ష్యం "కలిసి జీవితం గడపటంవలన సహజీవనం నేర్చుకోగలం."

మద్రాసులో ఉన్న ఈ అమెరికన్‌లలో ఆరుగురు మహిళలు, అయిదుగురు పురుషులు. వీరికి శ్రీ డేవిడ్ వెస్ అనే ఆయన వాయకుడు, శ్రీ వైస్ హార్వర్డ్‌లా స్కూలులో గాడ్యుయేటు విద్యార్థి. మిగిలిన వారందరు పేరేరు అమెరికన్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్లు.

ఈ అమెరికన్ విద్యార్థులు తాము నివసించు కుటుంబాలవారితో ఉంటున్నారో వారిలాగే జీవించడానికి ప్రయత్నిస్తారు. ఆ కుటుంబంలోని వారు ప్రయత్నిస్తారు. ఆ కుటుంబంలోనివారు ప్రయత్నిస్తారు. ఆ కుటుంబంలోనివారు చేసే పనులే చేస్తుంటారు. వంటవనులుచేయడం, బజారు కువెళ్లి సరకులుకొనితేవడం,బడిపిల్లలను స్కూళ్లదగ్గర దిగబెట్టిరావడం, ఇంతలో వారు తినే భోజనాన్ని భుజించడం తీరికవేళల ఈ భారత కుటుంబీకులు ఏవిధంగా కాలక్షేపం చేస్తారో అలాగేచేయడం చేస్తుంటారు. అంతేకాక, నగరంలో విశేషాలు చూస్తారు. పౌర సంఘాల కార్యకలాపాలు గమనిస్తారు. సాంఘిక సంక్షేమకార్యాలు చూస్తారు. చరిత్ర శిల్ప ప్రసిద్ధ ప్రదేశాలు దర్శిస్తారు.

మ్యాసాచుసెట్స్ యూనివర్సిటీలో ఇంగ్లీషు సాహిత్యం చదువుతున్న మిస్ బ్రవుస్వెల్ ఇలా అన్నది. "నేను థేకర్స్ కుటుంబంలో వుండి, ఇండియా ఆచారసంప్రదాయాలను గురించి, వంటకాలను గురించి చాలా తెలుసుకొంటున్నాను. (శ్రీ పి. ఎం. థేకర్ శిల్పకళాకారుడు). ఇండియా వంటకాలలో అనేకరకాలుండడం తనకు ఆశ్చర్యం కలిగిస్తున్నదని మిస్ బ్రవుస్వెల్ అన్నది. తను అమెరికాకు తిరిగి వెళ్లినప్పుడు వాటిలో కొన్నింటిని తన వూర్లోవారికి తెలుపుతానని చెప్పింది.

శ్రీమతి థేకర్ ఇలా అన్నది. "ఈ అమెరికన్ యువతి మాయింట అతిథిగా ఉన్నందుకు చాలా సంతోషంగావుంది. ఆమెద్వారా నేను అమెరికను జీవితపరిణతి గురించి చాలా తెలుసుకొంటున్నాను."

వర్జీనియారాష్ట్రం అన్‌లాండ్‌లోని రాండల్ మేకన్ కాలేజి విద్యార్థి. జిమ్‌డాల్టన్ మద్రాసులో డాక్టర్ "ఈ కుటుంబంవారు అమెరికాలో మా కుటుంబంలాగా వున్నారు. ఆనందంగావుంది" డాక్టర్ హెడ్జ్ కుమారుడైన కిరణ్ హెడ్జ్ లయోలాకాలేజి విద్యార్థి. ఆయన జిమ్‌డాల్టన్ కలిసి తిరుగుతుంటారు. "భారతదేశం జీవితపరిణతిలో అనేక వైవిధ్యాలు, భాషలు, ఆచారవ్యవహారాలు ఉండడం చాలా ఆసక్తికరంగా ఉంది" అన్నారు. శ్రీ డాల్టన్.

ఈ అంతర్జాతీయ సహజీవన కార్యక్రమం గత 30 సంవత్సరాలుగా అమలు జరుగుతున్నది. అమెరికన్ విద్యార్థులు దీనిప్రకారం భారతదేశం రావడం వచ్చేశతాబ్దంనుంచి పారంభమైంది. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం వెర్మాంట్‌రాష్ట్రంలో వట్నీలో వుంది. ప్రస్తుతం ఈ కార్యక్రమం ప్రకారం ఇండియాలో 45 మంది అమెరికన్లు ఒక నెలరోజులుంటున్నారు. సుమారు 100 మంది భారతీయులు అమెరికన్ కుటుంబాలతో ఉంటున్నారు.

భారత విద్యార్థుల జీవితం

మద్రాసు, జులై [illegible] కూడా ఉత్సాహవంతులు.

ఈ అమెరికన్ యువతీ యువకులు లాస్ ఏంజెల్స్‌లోని కాలిఫోర్నియా యూనివర్సిటీ విద్యార్థులు. "1963 ప్రాజెక్టు ఇండియా" వర్కర్లలోని సభ్యులు. వీరిందరూ అప్పుడే ధార్వాడ్, బాంబే, తిరుపతి కాలేజీలు సందర్శించారు. వీరితో కూడా శ్రీ ఫ్రాంక్లిన్ రేమండ్ జాన్సన్ ఉన్నారు.

ప్రాజెక్టు ఇండియా కార్యక్రమం ఇప్పటికి 12 సంవత్సరాలనుంచి జరుగుతున్నది. దీని ప్రకారం కాలిఫోర్నియా యూనివర్సిటీ యువతీ యువకులను ఇండియాకు పంపిస్తూ ఉంటుంది ఉభయదేశాల ప్రజలమధ్య సద్భావ వృద్ధిని పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఈ అమెరికన్ విద్యార్థులు భారత విద్యార్థులను బాగా పరిశీలిస్తున్నారు. భారత విద్యార్థులు చదువులలోట్ల అమిత శ్రద్ధ వహిస్తుంటారని అమెరికన్ విద్యార్థులకు గట్టిగా అనిపించింది. ఇండియా అభివృద్ధికోసం ముఖ్యంగా భావించబడుతున్న శాస్త్ర విషయాలను విద్యార్థులు పెద్దగా చదువుకొండడం ఇంచుమించు వారందరూ గమనించారు.

భారతదేశంలో ఉన్న వివిధ రమణీయ దృశ్యాలు, భాషలు, ప్రజల ధోరణులు వారిని బాగా ఆకర్షించాయి. మిస్ జుడీ ఎలివర్ అనే యువతి భారతదేశాన్ని "కొన్ని దేశాలున్న దేశం" అని వర్ణించింది.

"ఇండియాలో ఒక నగరానికి మరొక నగరానికి పోలికలేదు. ప్రజలలోకూడా చాలా సునిశిత వ్యత్యాసం ఉంది" అన్నదామె.

మిస్ ఆన్ పాస్‌డెల్ అనే ఆమె భారతీయుల ఆతిథ్య స్వభావాన్ని చాలా మెచ్చుకొంటున్నది. "మాకు ఆతిథ్యం ఇస్తున్నవారు మాకు సర్వవిధాల సౌకర్యాలు చేయడానికి మితిమీరి శ్రమ తీసుకొంటున్నారు బహుశా ఇందుకు కారణం వారియత విశ్వాసం అనుకుంటాను. ఏందుకంటే, అతిథులను దైవంగా చూడాలని వారియతం చెబుతుంది" అన్నదామె.

భారతదేశంలో ఇంచుమించు యావన్మంది విద్యార్థులకు మూడు విభిన్న భాషలు వచ్చునని, వారి అద్భుతశక్తి సామర్థ్యాలు ఆశ్చర్యకరమైనవని శ్రీ టిమ్ కనింగ్‌హామ్ అనే విద్యార్థి అన్నారు. మెన్ కారల్ విల్సన్ అనే విద్యార్థిని ఇలా అన్నది. "భారత విద్యార్థులు ఇంచుమించు ఏ విషయం గురించి అయినా సరే తెలుసుకోవాలని మనసారా వాకబులుచేయడం అత్యంతానందకరమైన విషయం. అమెరికాగురించి తెలుసుకోవాలని చాలా ఉత్సాహపడుతుంటారు."

శ్రీ డిక్ వైస్ బార్ట్ అనే ఆయన, ప్రస్తుతం ఇండియా "అత్యంత శక్తిమంతమైన, ఉత్సాహవంతమైన దశలో" ఉన్నదని వర్ణించారు. "ఇది భారతచరిత్రలో అతిసమీప ఘట్టం కూడా. ఎందుకంటే, భారతీయుల సంప్రదాయ సిద్ధవైఖరికి పాశ్చాత్యశాస్త్రీయ వైఖరికి ఈ దేశంలో సంఘర్షణ జరుగుతున్న కాలం ఇది."

ఇండియాలో తమ నిర్మాణ చాలా బోధదాయకంగా ఉన్నదని శ్రీ రాబర్ట్ లిమోన్ వాల్‌కాబ్ అన్నారు.

స్కాట్లీ భూకంపం 500 మంది రక్షణ

బెల్గ్రేడ్, జులై 28: యుగోస్లావియాకుచెందిన మాసిడోనియాలో స్కాప్జీ పట్టణంలో సంభవించిన భూకంపంలో ఇంతవరకూ 691 శవాలు బయటపడ్డాయి. శిథిలాలలో చిక్కుకుని ఇంకా ప్రాణాలతో ఉన్నవారిలో 500 మందిని కాపాడారు.

చనిపోయినవారిని ఇ్య 1500 మంది దాకా ఉండవచ్చని అధికారుల అంచనా.

పార్టీకి నిధుల సేకరణ నిబంధనలు అవసరమని లాల్‌బహదూర్ సూచన

అజ్మీరు, జులై 28: పార్టీ అవసరాలకు నిధులు సేకరించడానికి నిష్పక్షమయిన నిబంధనలు రూపొందించటం అవసరమని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు సూచించారు.

అజ్మీర్‌జిల్లా కాంగ్రెస్‌వాదులసమావేశంలో మాట్లాడుతూ మంత్రులు సంస్థ అవసరాలకై నిధులు సేకరించవలసివచ్చినా కొన్ని సూత్రాలు పాటించబడవలసివున్నదన్నారు. అత్యవసరస్థితి దృష్ట్యా కాంగ్రెసువాదులు ఏభేదాలు విస్మరించి పనిచేయాలని కోరారు.లోపాలు దిద్దుకోవాలని, ఆత్మవిమర్శ గావించుకోవాలని సూచించారు. యు. పి. కాంగ్రెసు పరిణామాలపట్ల వివరం వెల్లడించారు. పార్టీలో రెండు విభాగాలుండాలని, ఒకటి ఎన్నికలలో కృషిచేసి పార్లమెంటరీ కార్యకలాపాలు నిర్వహిస్తే, మరొకటి పూర్తిగా ప్రజాసేవకై వినియోగించబడాలని చెప్పారు.

విధిలేని పరిస్థితి వస్తే చైనాతో నిర్యుద్ధ సంధి

—పాక్ మంత్రి బెదరింపు

కరాచీ, జులై 29: తప్పనిసరి పరిస్థితులలో పాకిస్థాన్ చైనా, తదితర మిత్రరాజ్యాలతో తప్పక నిర్యుద్ధ సంధిని చేసుకుంటుందని నిన్న లాహోరులో కేంద్ర సమాచారశాఖమంత్రి శ్రీ అబ్దుస్ సబూర్ ఖాన్ వెల్లడిచేశారు.

పాకిస్థాన్, చైనా మధ్య అత్యంత స్నేహ సంబంధాలున్నాయి కాని నిర్యుద్ధ సంధిని చేసుకోవటమే అది అనేక ఇతర విషయాలతో ముడిపడివున్న సమస్య అని వారు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

భారత్‌కు పాశ్చాత్యుల ఆయుధసహాయం లభిస్తున్నందున తత్ఫలితంగా 'పాకిస్థాన్ భద్రతకు ప్రమాదం' ఏర్పడుతున్న దృష్ట్యా పాకిస్థాన్ అటువంటి సంధిచేసుకోదలచిందా అని పత్రికా ప్రతినిధులు వారిని ప్రశ్నించారు. దేమీలేదని కూడా వారన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానం చెప్తూ వారు కాశ్మీరు పాకిస్థాన్‌కు జీవన్మరణ సమస్య అని ప్రభుత్వం ఎన్నడూ భావించలేదని గుర్తించి మెలగుతున్నదని చెప్పారు.

పాకిస్తాన్-చైనా భాయ్ భాయ్ కరాచీలో విద్యార్థుల ప్రదర్శనలు

కరాచీ, జులై 29: నిన్న సాయంత్రం ఇక్కడ కొంతమంది విద్యార్థులు పాశ్చాత్యులకు వ్యతిరేకంగా చైనాకు అనుకూలంగా ప్రదర్శనలుచేశారు. "పాకిస్థాన్ – చైనా భాయి, భాయి" అనే నినాదాలు చేశారు. పాశ్చాత్య సైనిక కూటాలైన సీటో, సెంటోలనుండి పాకిస్థాన్ బయటకురావాలని వ్రాసిన అట్టలు పుచ్చుకుని తిరిగారు.

డెమోక్రాటిక్ విద్యార్థి కార్యకర్తలు సభ [illegible] సమితితో సభ్యులుగా [illegible]

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

బోసకల్లులో సిమెంటు కర్మాగారం నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ గనుల కార్పొరేషన్‌కు లైసెన్సు: రెండుజిల్లాల్లో బంగారం గనులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 29: బోసకల్లులో సిమెంటుకర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్‌వారు నిర్మించనున్నట్లు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ కె. బుచ్చయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ కర్మాగారానికి లైసెన్సు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం ఆమోదించిందనిగూడా ఆయన తెలియజేశారు.

శ్రీ బాలిరెడ్డి వేసిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఉద్యోగస్తుల జీతాల సవరణలో లోపాలను తొలగించేందుకు నియమించబడిన ద్విసభ్యసంఘం ఇంకా తన నివేదికను సమర్పించలేదని ఆర్థికమంత్రి తెలియజేశారు.

పరిశ్రమలమంత్రి తరపున ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ సమాధానం ఇస్తూ చిత్తూరు, అనంతపురం జిల్లాలలో బంగారగనులు వున్నట్లు భూగర్భ పరిశోధనశాఖ అధికారులు తెలియజేసినట్లు చెప్పారు.

పంచదార, వస్త్రాలు, తోళ్ళు, ఆహార పదార్థాలు–వీటికి సంబంధించిన సాంకేతిక విషయాలను బోధించే పాలిటెక్నికల్ కళాశాలను నెలకొల్పే ఆలోచన ప్రభుత్వానికి లేదని, అయితే తోళ్ళు, వస్త్రాలు–వీటికి సంబంధించిన సాంకేతిక విషయాలలో డిప్లొమోకోర్సులకు ప్రారంభించే ప్రతిపాదన ఒకటి ఆలోచనలో వున్నదని విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ సత్యేశ్వరరావు వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ డిప్లొమాలు ఎప్పుడు ప్రారంభమయ్యేది, ఎక్కడెక్కడ ప్రారంభమయ్యేది తాను ఇప్పుడు చెప్పలేనని ఆయన అన్నారు.

విజయవాడలో మేరీ స్టెల్లా కళాశాల

విజయవాడలో మేరీ స్టెల్లాకళాశాలకుగాను హరిజనుల గృహనిర్మాణంకుంకి కేటాయించబడిన డబ్బుతో విజయవాడ మున్సిపాలిటీ ప్రత్యేకోద్యోగి 10 ఎకరాల స్థలాన్ని సేకరించినమాట నిజమేనని, అయితే అది ఎట్లా జరిగినందువల్ల ఆ కేటాయింపు రద్దుకావడంలేదని, పురపరిపాలనామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

అనుబంధపు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ హరిజనులకు, మురికివాడలవారికి ముత్యాలంపాడు ప్రాంతంలో నివేశనస్థలాలు కేటాయించబడినట్లు ఆయన తెలియజేశారు.

అతి తొందరలో!

కౌసల్య ప్రొడక్షన్స్‌వారి

మంచిరోజులు వస్తాయి

దర్శకత్వం: ఆ. విశ్వనాథం
రచన: పారుచ్చు
సంగీతం: కోదండపాణి
నిర్మాతలు:
S. భావనారాయణ
P.C. బాలకృష్ణరాజు

చూడండి

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏ పేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార సరళికొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు పనికొస్తుంది.

కాని, వాడుకదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము మాత్రమే ముఖ్యత ఏర్పడుతుంది. [illegible] పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి,ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పనితనములోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏభై ఏండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటియుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రై॥లి॥

రిజిస్టర్డ్ ఆఫీసు: మర్చెంట్స్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1

[illegible]swara Rao Estates